ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 4TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 159 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 4 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 159 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అవినీతిలో కవితకు భాగస్వామ్యం లేదంటే ఎలా

ఆమె మాటలు నమ్మదగ్గవిగా లేవు: కాంగ్రెస్



# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

- -కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం
- -ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- -పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- -పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- -బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- -లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- -కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు
- -వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- -ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి





**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్3:**
హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది



# హరీష్ రావు బబుల్ షూటర్

### సమస్యను సృష్టించి సాల్వ్ చేసానని చెప్తాడు
### రెండు దశాబ్దాలు పార్టీ కోసం కష్టపడ్డా
### ఇదా నాకు దక్కిన గౌరవం
### మీడియా ముందు కవిత ఆవేదన

**హైదరాబాద్,సెప్టెంబర్3:**
బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆమె మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో సంచలన కామెంట్లు- చేశారు. హరీష్ రావు, సంతోష్ రావులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని అన్నారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదని, బబుల్ షూటర్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వనని స్పష్టం చేశారు. కవిత వేరే పార్టీలో చేరుతుందంటూ జరుగుతుందన్న ప్రచారంపై కూడా ఆమె క్లారిటీ- ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరనని, తనకు ఏ పార్టీతో పనిలేదని స్పష్టం చేశారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాకే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని



# భగ్గుమంటున్న బంగారం ధరలు

### లక్షా పదివేల దిశగా పరుగులు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్3:**
బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది.




## ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి

### జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచన



# విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

### కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



న్యూఢిల్లీ,సెప్టెంబర్3:
యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు.
రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు



పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు– దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళు వాళ్లు కొట్టు–కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు–కుంటు–న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు– అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా





భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు.
ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి

హైదరాబాద్,సెప్టెంబర్3
: బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో, టూల్స్ టె–క్నిక్స్, వర్క్ షాపును తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్ కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా ఎఐని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐ ని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్ లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. ఎఐ సాంకేతికత పై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ –ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే మన తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్ ను అందిస్తాయన్నారు. ఆటోమేషన్ లో భాగంగా ఏఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రాబోయే కాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ–, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జమినయి, మిడ్ జర్నీ, సోరా, విఇఓ3, తదితర టూల్స్ ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహారణల ద్వారా అవగాహన కలిగించారు. ఆఐ డాటా –ట్రెయినింగ్ లో వినియోగంలో లోపం వల్ల, ప్రాంప్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందుతుంది అన్నారు. ఆఐ నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు బబుల్ షూటర్

అన్నారు. తన 20 ఏళ్ల జీవితాన్ని బీఆర్ఎస్, తెలంగాణ కోసం పనిచేయడానికి వెచ్చించానని, సస్పెన్షన్‌పై మరోసారి ఆలోచించాలని కవిత కోరారు. అయినా తనకు ప్రజలున్నారని, వాళ్ల దగ్గరికే వెళ్తానని చెప్పారు.సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీ–ఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారన్నారు. పోచంపల్లికి మోకిలాలో వందల కోట్ల ప్రాజెక్ట్ వచ్చిందని, హరీష్‌రావు ,సంతోష్ బీఆర్ఎస్‌ను జలగల్లాగా పట్టిపీడిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీతో ఇద్దరూ అంటకాగుతున్నారన్నారు. సంతోష్‌రావు బాధితులు చాలా మంది తనకు ఫోన్ చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంపై కల్వకుంట్ల కవిత బుధవారం మీడియా ఎదుట స్పందించారు. కలికాలం, కర్మ సిద్ధాంతమంటూ ఆమె ఈ సందర్భంగా వేదాంతంతో కూడిన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో తాను దాదాపు 20 ఏళ్ల పాటు– సేవా చేశానని ఈ సందర్భంగా కవిత గుర్తు చేసుకున్నారు. అయితే తనపై పుకార్లు చేసిన వారు.. చేయించిన వారు అంతకుఅంత అనుభవిస్తారంటూ శాపనార్థాలు పెట్టారు. తాను కర్మ సిద్దాంతాన్ని నమ్ముతానని స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా తన ప్రాణం పోయినా కేసీఆర్‌కు మాత్రం అన్యాయం జరగనివ్వనని ఆమె కుండ బద్దలు కొట్టారు. తనపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానాలు అవసరమా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా అడిగారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటేనే కేసీఆర్‌కు తాను కుమార్తెగా జన్మించానని చెప్పారు. అలాంటి కేసీఆర్‌ను, ఆయన పార్టీని తాను ఎందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని ఆమె పేర్కొన్నారు. అయితే కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి తద్వారా తనను సస్పెండ్ చేయించారంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లో హరీశ్ రావు, సంతోష్ రావుపై కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీని అస్తగతం చేసుకోవాలని కుట్రలు చేస్తున్నారని కవిత అన్నారు. మొత్తం వాళ్లే చేశారు నాన్నా.. అంటూ కవిత వారిరువురి మీదా తీవ్ర ఆరోపణలు గుప్పించారు.
హరీష్‌రావు టార్గెట్‌గా
ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు.
రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు– వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. బిడ్డను చంకన వేసుకుని వచ్చి తెలంగాణ కోసం కష్టపడ్డానని అన్నారు. అమ్మకు కూడా దూరంగా ఉండాల్సి రావడం బాధగా ఉందన్నారు. అయితే తాను ఏ పార్టీలో చేరనన్నారు. తనకు ఏ పార్టీతో పనిలేదని కుండ బద్దలు కొట్టారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానన్నారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని తాను అనలేదన్నారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరం బీఆర్ఎస్ అయితే.. తన ఆత్మ జాగృతి అని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు. బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు, సంతోష్‌రావు భాగస్వామ్యం మాత్రమే ఉందా? అని అడిగారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్టుగా
ప్రచారం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరకు వెళ్తే గన్‌మెన్లు తనను అడ్డుకున్నట్టు రాయించారన్నారు. లేఖ లీక్ చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఆమె ప్రశ్నించారు. పార్టీ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంతో.. తన పుట్టింటికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తనకు అమ్మ అంటే చాలా ఇష్టమన్నారు. ఆమెను కలవ లేక పోతున్నట్లు కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎవరి లాభం కోసం హరీష్‌పై విమర్శలు

మాజీ మంత్రి హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు కవిత కౌంటర్ ఇచ్చింది. నిజం మాట్లాడినందుకు ఇలాంటి మూల్యం చెల్లించాల్సి వస్తే.. తెలంగాణ ప్రజల కోసం ఇంతకు వందరెట్లు– ఎక్కువైనా భరిస్తా అని ఆమె ఎక్స్ వేదికగా బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేస్తూ.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కొందరు ఎవరికోసమో.. హరీష్ రావును టార్గెట్ చేస్తూ.. మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రక్షణగా ఉండాల్సిన సమయంలో ప్రత్యర్థులకు ఊతం ఇచ్చేలా మాట్లాడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే తేల్చుకోవడానికి పద్ధతులు వేరే ఉన్నాయని సూచించారు. శత్రువులకు బలం చేకూర్చేలా మాట్లాడటంలో ఎజెండా ఏంటో ప్రజలు గమనిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కవితకు కష్టం వచ్చినప్పుడు హరీష్‌రావు సహా అందరం బాధపడ్డామని గుర్తు చేశారు. వ్యక్తిగత లబ్ధి కోసం ఆరోపణలు సరికాదు నిరంజన్ రెడ్డి హితవు పలికారు.
వీరబ్రహ్మం చరిత్రలో సిద్ధయ్యలాగ కేసీఆర్ ఏది చెపితే అది హరీశ్‌రావు చేశారు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్‌రావు గొప్ప సంపద, ఆయన ట్రబుల్ షూటర్ అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత సభలో హరీశ్‌రావు అధికార పక్షాన్ని అద్భుతంగా చెడుగుడు ఆడుకున్నాడు. 30 సార్లు ఆటంకం కలిగించినా అన్ని విషయాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం డొల్లతనాన్ని ఎండగట్టారు. ఎవరి ప్రయోజనం నెరవేర్చడానికో, ఎవరికి బలం చేకూర్చడానికో కొంత మంది హరీశ్‌రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఆశ్చర్యకరంగా ఉంది. ఈ సందర్భంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి ఎవరైనా సరే తెలంగాణను ప్రేమించే వారు, ప్రత్యేకంగా బీఆర్ఎస్ నేతలు రక్షణ కవచంగా ఉండాల్సిన సందర్భం ఇది. బీఆర్ఎస్‌పై చేస్తున్న కుట్రపూరిత ఆరోపణలరకు తావ్వికుండా చీల్చి చెండాల్సింది పోయి, ఖండించాల్సింది పోయి వారికి ఊతమిచ్చే విధంగా మాట్లాడడం బాధాకరమని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ 2000లో పార్టీ ప్రారంభించినప్పటి నుంచి హరీశ్‌రావు ఉన్నారు. ఎదురు చెప్పకుండా, ప్రశ్నించకుండా.. వీరబ్రహ్మం చరిత్రలో కేసీఆర్ ఏది చెపితే అది సిద్ధయ్యలాగ హరీశ్‌రావు చేశారు. పార్టీ కలర్ కోసం బేగం బజార్ పోయి రంగులు తీసుకొచ్చింది ఆయనే. జలదృశ్యంలో దిమ్మె కట్టించింది హరీశ్‌రావే.. అక్కడ్నుంచి ప్రస్థానం మొదలుపెట్టారు. ఇవాళ శాసనసభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా క్రమశిక్షణ కలిగిన పార్టీ వర్కర్‌గా పని చేస్తున్నారు. ప్రజల కోసం పని చేశారు హరీశ్‌రావు. విరామం లేకుండా పని చేశారు. ఆయన పనితీరును గతంలో ఇప్పుడు మాట్లాడుతున్న వారు కూడా ప్రశంసించారు. ఇవాళ రివర్స్ గేర్ చేసి ఆలయనను తులనాడి మాట్లాడడం మనసు ఎలా ఒప్పుకుంటుంది అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఈటల రాజేందర్ పార్టీలో ఉండేలా చివరి నిమిషం వరకు హరీశ్‌రావు ప్రయత్నించారు. ప్రజాభిమానాన్ని చూరగొనడంలో హరీశ్‌రావును చూసి నేర్చుకోవాలి. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్‌రావు ఒక సంపద.. ట్రబుల్ షూటర్.. ఉప ఎన్నిక ఎక్కడ వచ్చినా గెలిపించుకున్న కార్యదక్షుడు ఆయన. ఇలాంటి నాయకులను బలహీన పరుచుకుంటే తెలంగాణ సమాజానికి నష్టం కలుగుతుంది. కాళేశ్వరం అనుమతుల కోసం 27 సార్లు మహారాష్ట్ర పోయిండు. అనేక ప్రయత్నాలు చేసి కాళేశ్వరం నిర్మించారు. కేసీఆర్ ఆయనకు అప్పగించిన అన్ని శాఖలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు కూడా ఆయన పనితీరును బహిరంగంగా మెచ్చుకున్నాయి.
హరీశ్‌రావుపై నిందలు వేయడం సరికాదు. రేవంత్ కాళ్లు హరీశ్‌రావు మొక్కాడు అని రాజకీయాల కోసం నీచంగా మాట్లాడడం సరికాదు. ఇలాంటి ప్రచారం ఎవరూ నమ్మరు. కవితకు కష్టం వచ్చినప్పుడు పార్టీ మొత్తం అండగా నిలిచింది. కవితను జైలు నుంచి తీసుకొచ్చేందుకు కేటీ–ఆర్, హరీశ్‌రావు ఎన్నో ప్రయత్నాలు చేశారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డొల్లతనాన్ని కేటీ–ఆర్, హరీశ్‌రావు ఎండగడుతున్నారు. ఎవరికి లాభం జరగాలని హరీశ్‌రావును టార్గెట్ చేస్తున్నారు..? కేసీఆర్‌కు వ్యక్తిగత సహాయకుడు సంతోష్ రావు. ఆయన గురించి మాట్లాడడం కూడా సరికాదు. భవిష్యత్ పట్ల ఏదేదో ఊహించుకుని మాట్లాడితే అది అపరిపక్వత అవుతుందని నిరంజన్ రెడ్డి అన్నారు.

## అవినీతిలో కవితకు భాగస్వామ్యం లేదంటే ఎలా

హైదరాబాద్,సెప్టెంబర్3:పదేళ్ల పాటు– బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానంలో ఉన్న కవితకు అవినీతి వ్యవహారాల్లో భాగస్వామ్యం లేకుండా అవి జరిగాయని అనటం అసాధ్యమని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకున్న తర్వాత, వాటాలో తేడా రావడంతోనే కవిత బహిరంగ వేదికపైకి వచ్చారని వ్యాఖ్యానించారు. కవిత రాజీనామాపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవిత కొన్ని కఠోర సత్యాలు, కొన్ని అబద్ధాలు మాత్రమే మాట్లాడారని ఆయన అన్నారు. కవిత నిజంగా అవినీతి విషయాల్లో ఆధారాలు ఇస్తే వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా లిక్కర్ మార్ట్ కేసు, ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రిపై ఎత్తేసిన కేసు వంటి అంశాలపై సరైన వివరాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. కేసీఆర్‌పై స్ప్రే చేయాల్సిన అవసరం లేదన్నారు. స్ప్రే
చేయడం మాకు అలవాటు– కాదు.. ఫోన్ ట్యాప్‌లు మీరు చేశారు. మీరు మీలో మీరే గొడవ పడి బయటపడుతున్నారని అంటూ బీఆర్ఎస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. ఆయన కవిత ఇటీవలే అమెరికా నుండి తిరిగివచ్చిన తర్వాత హరీష్ రావు, సంతోష్‌పై ఆరోపణలు చేయడం, అంతకు ముందు కేటీ–ఆర్‌పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ లోపల విభేదాలను బహిర్గతం చేస్తోందని అన్నారు. ఇదిలావుంటే కవిత రాజీనామా చేయడాన్ని మహేష్ గౌడ్ స్వాగతించారు. నైతికతకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయడం శుభపరిణామమని అన్నారు. కవిత కేసీఆర్ వదిలిన బాణం మాత్రమే. ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి ఇవన్నీ చేస్తున్నారు. అయితే నైతికతతో తీసుకున్న ఈ నిర్ణయం సానుకూలమే అని వ్యాఖ్యానించారు. అంతేకాక, రాబోయే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ అనే పార్టీ రాజకీయ ముఖచిత్రంలో ఉండదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని
శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు– తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్ధతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్–ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జిఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

## భగ్గుమంటున్న బంగారం ధరలు

హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని –టె–న్షన్ పడుతున్నారు.
మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# ఎల్ఎండీ నుండి కాకతీయ కెనాల్ కు నీటి విడుదల

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని దిగువ మానేరు జలాశయశం నుండి కాకతీయ కాలువకు బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నీటిని విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ .... జలాశయంలో 22.497 టిఎంసీల నీరు నిల్వ ఉండగా 7జిల్లాల్లోని 33మండలాల ఆయకట్టు లోపు ప్రాంత్రాల్లోని స్టేజ్ -1లో 5.1లక్షల ఎకరాలకు,స్టేజ్-2లో 3.98 లక్షల ఎకరాలకు మొత్తం 8.99 లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేశామని, ఆగస్టులో కురిసిన వర్షాలకు ఎగువ, మధ్య, దిగువ మానేరు జలాశయాలు నిండగా మధ్య మనేరు ద్వారా అంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ లలో పుష్కలంగా నీరు నిండిందని తెలిపారు.గత ప్రభుత్వం కాళేశ్వరంతోనే నీరందుతున్నట్లు ప్రచారం చేస్తుందని ప్రాజెక్టు నిర్మాణానికి లక్ష కోట్లు వృదా చేస్తే కూలి నిరుపయోగంగా ఉంటే ఎల్లంపల్లి ద్వారా మానేరు జలాశయాలను నింపామని కాళేశ్వరం లేకుండా అధిక వరి దిగుబడిని చేసింది తెలంగాణేనని పేర్కొంటూ కాళేశ్వరం ప్రాజెక్టు లేకుండానే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్న విషయం ప్రజలు గమనించాలని కోరారు.కవిత సస్పెండ్ పై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ అది బిఆర్ఎస్ అంతర్గత విషయమని హారీష్ రావు, సంతోష్ రావులే కాళేశ్వరం ప్రాజెక్టును దోచుకుని లాభం పొంది కేసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నట్లు కవితనే స్వయంగా చెప్తున్నారని పేర్కొంటూ నీటిపారుదలశాఖ ఎస్.ఈగా నూతన భాద్యతలు చేపట్టిన పి.రమేశ్ ను అభినందించారు. కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఏ.ఈ వంశీ, సిబ్బంది, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్ గౌడ్, నందగిరి రవీంద్రచారి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఎస్ఎల్ గౌడ్, బుదారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, రామిడి తిరుమల్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు డిగ్రీ విద్యార్హత ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టుకు అర్హత.

## బి సి అండ్ ఎండి ఎన్.బలరామ్.

**బెల్లంపల్లిసెప్టెంబర్ 3( అక్షరం న్యూస్)**


గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది.

ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి.

గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు.

తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్-3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.

ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదినపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించారు.




దీనిపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టుకు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి.

సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

# కవితక్క సస్పెన్షన్ తో తమ్ముళ్ల పయనం ఎటు?

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 03( అక్షరం న్యూస్)**

ఎమ్మెల్సీ కవితపై పార్టీ అధిష్టానం వేటు వేయడం కలకలం రేపు తోంది. పార్టీ వ్యతిరేక కలాపాలకు పాల్పడుతుండటంతో కవితను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లుగా బీఆర్ఎస్ అది . స్థానం ప్రకటించింది. పార్టీ, జాగృతి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ జాగృతి పేరుతో కవిత కలిసి పని చేశారు. దీంతో తెలంగాణ జాగృతికి బలమైన కేడర్ ఉండేవారు.పదేళ్లు పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో ఎమ్మెల్యేల అనుచరులు అనేక మంది కీలక నేతలు తెలంగాణ జాగృతి కార్యక్రమాలు చేపట్టారు. ఏటా ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించటంతో మహిళలకు బాగా చేరువైంది. మంచిర్యాల జిల్లాలో కవితకు మంచిపట్టు ఉం ది.. అంతే కాకుండా సింగరేణి కార్మి కులు, విద్యార్థులను కలుపుకుని తెలంగాణ ఉద్యమంలో జాగృతి కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. పలు సమ స్యలపై జాగృతి కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు. కొన్నేళ్లుగా బీఆర్ఎసతో కలిసి జాగృతి కార్యకర్తలు అనేక ఉద్యమాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. అయితే చాలామంది. కార్యకర్తలు, నాయకులు జాగృతి కార్యక్రమాల్లో పాల్గొం టూనే బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నా రు. కవితను పార్టీ నుంచి బహిష్కరించటంతో పార్టీ, జాగృతి లో పని చేస్తున్న కేడర్ సందిగ్ధంలో పడిపోయింది. కవిత కొత్తగా పార్టీని ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో కవితతో పాటు కొత్త పార్టీలోకి వెళ్లాలా? లేక ఉద్య మం నుంచి కొనసాగుతున్న బీఆర్ఎస్ %ు%లోనే ఉండిపోవాలా?

అనే అయోమయం పార్టీ, జాగ్రతి శ్రేణుల్లో నెలకుంది.



## నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి...

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 3,

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు లోని మహాత్మా జ్యోతిబాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వంటగదిని ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అధ్యాపకులను ఆదేశించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాటాలు భోదించాలని అన్నారు. షెడ్యుల్ వారిగా సిలబస్ పూర్తి చేయాలని, పూర్తి అయిన పాట్యమ్శాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈ తనిఖీ లో గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## రైతులకు పూర్తిస్థాయిలో కాలువలు నిర్మించి సాగునీరు అందించాలి



**రైతులకు తక్షణమే సరిపడ యూరియా అందించాలి**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 03: ఏ పార్టీలో ఉన్నారని ధైర్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన గండి రామా వరం కుడి కాలువ నుండి నీరు విడుదల చేయడం సిగ్గుచేటని, గొప్పలు చెప్పుకుంటూ హడావిడిగా కాలువ నుండి నీరు విడుదల చేయడం విడ్డూరంగా ఉందని స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న కాళేశ్వరం నీటిని వదలడానికి, రైతులకు సకాలంలో సరిపోను యూరియా అందించడానికి కృషి చేయాలని అన్నారు. మండలంలోని కుర్చపల్లి. అయ్యవారిగూడెం, కోమల్ల, గోవర్ధనగిరి గ్రామాలకు చెందిన రైతులకు పూర్తి స్థాయిలో కాలువలు నిర్మించి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో కంచనపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, తోటకూరి సదానందం, బండి కుమార్, తిప్పారపు మమత, రమ్య, కావటి రాజయ్య, దుబ్బాక హరీష్, ఎడ్ల బాలరాజు, పరుశరాములు, ముసిపట్ల రాజు, రియాజ్, కార్తీక్, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న.. మాజీ ఎంపీపీ

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపెల్లి జిల్లా, సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్: మండల కేంద్రంలోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాగణపతిని బుధవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సందర్శించారు గణనాధుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనగంటి రవి, మాజీ ఎంపీటీసీలు బంగారి రమేష్, పొట్టల మొదయ్య, మరియు గణేష్ సభ్యులు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



# భవన నిర్మాణ రంగాల కార్మికులు సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం.



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 03:**

భవన నిర్మాణ రంగాల కార్మికులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కొన్ని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నేరవేర్చారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు బుదవారం సిఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చి త్రపటానికి కీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షలు. సాధారణంగా మరణిస్తే రూ.2 లక్షలు, కార్మికుడికి ప్రమాదవశాత్తు అంగవైకల్యం సంభవిస్తే రూ.5 లక్షలు ఇచ్చేటట్లు ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యకుడు తూడి అంజయ్య, నాగిల్ల రాజు, చింత జోజి ప్రేమకుమార్, కొయ్యడ యాదగిరి, చెర కు రాజు, ఎడ్ల యాకస్వామి. గాదె స్వామి, ముక్కెర రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ గేట్ వద్ద బుధవారం జిల్లా కేంద్రంలోని కొండా సత్యలక్ష్మీ గార్డెన్ లో నిర్వహించిన బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి హజరైయ్యేందుకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు రాంచందర్ రావు మొదటిసారి రావడంతో మానకొండూర్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు టోల్గేట్ వద్ద గజమాలలు, శాలువాలతో స్వాగతం పలికి బోకేలు అందించారు. అనంతరం టోల్ గేట్ నుండి భారీ వాహన ర్యాలీతో కరీంనగర్ వెళుతూ అల్గునూర్ వద్ద కేంద్రమంత్రి బండి సంజయ్, స్థానిక నాయకులతో కలిసి రాంచందర్ రావు అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో బిజెపి తిమ్మాపూర్, మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్టీ ముఖ్య నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకట రెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, రాజు యాదవ్, చింతం శ్రీనివాస్, వేల్పుల ఓదెలు, కుంభం శ్రీనివాస్, మహేష్, మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు





**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని బుధవారం వివిధ గ్రామాలలో వినాయక నవత్రులను పురస్కరించుకొని పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగేగణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా మండపాల కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## భగవంతుని కృప అందరిపై ఉండాలి.

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ (సెప్టెంబర్ 3)**

భగవంతుని కృప అందరిపై ఉండాలని రామరాజు యాకన్న వేడుకున్నారు.

బుధవారం పురపాలక సంఘ పరిధిలోని 20వ వార్డ్ పత్తిపాక స్నేహ యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని సన్నిధిలో అన్నదానం నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామరాజు యాకన్న విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ విఘ్నాలకు అధిపతి విగ్నేశ్వరున్ని భక్తి శ్రద్ధలతో పూజించుకొని భగవంతుని ఆశీర్వాదం పొందాలని తెలుపుతూ, యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసగా మారకుండా, అన్ని రంగాలలో ముందుండి ప్రతిభ కనబరచాలని సూచిస్తూ, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో సుతారపూ శీను, గొర్రెరవి రాజేష్, రవి, నాగరాజు, రమేష్, నవీన్, సాయి, రాహుల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు స్థలసేకరణ వేగవంతం చేయండి.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**కాజీపేట- విజయవాడ మూడవ లైన్ కు జిల్లాలో స్థల సేకరణ పూర్తి చేయాలి**
**కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**
కాజీపేట %-% విజయవాడ రైల్వే మూడవ లైన్ ప్రాజెక్ట్ చాలా ప్రాధాన్యత కలిగినదని, ఈ లైన్ ఏర్పాటుతో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, భవిష్యత్ రైల్వే ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల సహకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతికి కావాలసిన స్థల సేకణ పై కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ మనోజ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాజీపేట %-% విజయవాడ రైల్వే మూడవ లైన్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ తుది దశలో ఉందని తెలిపారు. ఈ భూ సేకరణ పూర్తి కావడమే ప్రాజెక్ట్ వేగవంతానికి కీలకమతుందని అన్నారు. ఈ మూడవ లైన్ పూర్తి అయితే రైళ్ల రాకపోకలు వేగవంతం అవుతాయని, ముఖ్యంగా హైదరాబాద్%-%విజయవాడ%-%విశాఖపట్నం%-%చెన్నై మార్గాల్లో ట్రాఫిక్ తగ్గిపోతుందని వివరించారు. రైళ్ల ఆలస్యం తగ్గిపోవడంతో ప్రయాణికులకు, అలాగే పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. ఈ సమీక్ష లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ

**సిసిఎల్ఏ లోకేష్ కుమార్**
**గ్రామ పాలనాధికారుల నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ**
**సీసీఎల్ఏ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**
సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదారాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ జిల్లాలను చేర్చండి

**కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసిన తుమ్మల**



**ఖమ్మం సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావు , రెసిడెంట్ కమిషన్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.హ ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ జిల్లాల చేర్పు కోసం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసి, తాజాగా ప్రారంభమైన ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారుకేంద్ర ప్రభుత్వం రూ.24,000 కోట్ల వార్షిక వ్యయంతో, ఆరు సంవత్సరాలపాటు అమలు చేయబోతున్న ఈ యోజన 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పనితీరు చూపుతున్న జిల్లాలకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని ప్రశంసించారు. ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, నీటిపారుదల, నిల్వ, విలువవృద్ధి వంటి అంశాల్లో ఇది ఒక చారిత్రాత్మక పథకమని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను పిఎండిడికేవై లక్ష్యా జిల్లాల జాబితాలో చేర్చాలని అభ్యర్థించారు. ఈ జిల్లాలు వర్షాధార పద్ధతులపై అధికంగా ఆధారపడిన, తక్కువ ఉత్పాదకత కలిగిన, బలహీన రైతు వర్గాలను కలిగి ఉన్నాయి. కాబట్టి వీటిని పిఎండిడికేవైలో చేర్చడం వలన తెలంగాణ రైతుల సంక్షేమమే కాకుండా దేశవ్యాప్తంగా ఆహార భద్రత, విలువవృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడుతుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తన రాష్ట్ర పథకాలతో పూర్తి అనుసంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ యూనివర్శిటీలు భాగస్వామ్యంతో బలమైన జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేస్తుందని, అలాగే డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

**ఆయిల్ పామ్ రైతుల రక్షణ %-% దిగుమతి సుంకం పునరుద్ధరణ**

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ %-% ఆయిల్ పామ్ (ఎన్ ఎంఈఓ-ఓపి) అమలు క్రమంలో తెలంగాణ చేసిన కృషిని వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1.06 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశంలోనే అత్యధిక విస్తీర్ణం తెలంగాణదేనని తెలిపారు. దాదాపు 72 వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడుతున్నారని గుర్తు చేశారు. అయితే, ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్ (సిపిఓ) పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5% నుంచి 16.5%కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని, దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ (ఎఫ్ఎఫ్ బిఎస్) ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ గెలల టన్నుకు కనీస మద్ధతు ధర రూ. 25000 వచ్చేలా 2018లో ఉన్నట్లుగా 44% దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించేలా చొరవ తీసుకోవాలని కోరారు. వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ మినహాయింపు కోసం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12% జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం, యంత్రాలు మరియు నీటిపారుదల సాంకేతికత అందుబాటులో ఉంటే ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై 12% జీఎస్టీ విధించడం, రైతులపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని, ముఖ్యంగా చిన్న మరియు సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా, వ్యవసాయంలో యాంత్రీకరణ, ఆధునిక పద్ధతుల వినియోగం మందగిస్తుందని వివరించారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించడానికి, ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా, చిన్న రైతులు కూడా సాంకేతికతను ఉపయోగించుకునేందుకు వీలుగా, ఉత్పాదకతను పెంచి దేశ ఆహార భద్రత మరింత బలపడేదిశగా ఉండాలంటే ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12% జీఎస్టీని మినయించేలా చొరవ చూపించాలని మంత్రి లేఖ ద్వారా కోరారు. ఎరువుల సబ్సిడీ పెంపుపై విజ్ఞప్తి
అదేవిధంగా ఫాస్ఫేటిక్ మరియు పొటాషిక్ ( పిఅండ్ కే) ఎరువులపై సబ్సిడీ పెంపు అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం న్యూట్రింట్ బేస్డ్ సబ్సిడీ (ఎన్ బిఎస్) విధానం వల్ల యూరియాపై ఎక్కువ సబ్సిడీ ఉన్నందున, రైతులు దానిని విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఫలితంగా భూమిలో నత్రజని అధికమై, ఫాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాల వినియోగం తగ్గిపోతుందని ఆయన వివరించారు. దీనివల్ల నేలలో పోషక సమతుల్యత దెబ్బతింటోందని, పంట దిగుబడులు కూడా దీర్ఘకాలంలో పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా, 4:2:1 నత్రజని, ఫాస్పరస్, పొటాషియం సిఫార్సు నిష్పత్తి పూర్తిగా చెడిపోయి 2018-19లో 6.6:2.6:1కి పడిపోయిందని, ఇది రైతులకు మరియు దేశ ఆహార భద్రతకు ప్రమాదకరమని గుర్తు చేశారు. తక్కువ ధరలో యూరియా లభించగా, అంతర్జాతీయ ధరల ప్రభావంతో ఫాస్పరస్, పొటాషియం ఎరువులు ఖరీదుగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు సమతుల్య ఎరువుల వినియోగం చేయలేకపోతున్నారని, దీని వల్ల నేల సారవంతత తగ్గి, పంటలలో పోషకాల శోషణ సరిగా జరగడం లేదని వివరించారు. అలాగే పర్యావరణానికి కూడా ప్రమాదకరమైన నైట్రేట్ లీచింగ్, గ్రీన్ హౌస్ గ్యాస్ ఉద్గారాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. పాస్పరస్ (పి), పొటాషియం (కే), సల్ఫర్ (ఎస్) వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలి. అంతర్జాతీయ ధరల మార్పులను దృష్టిలో పెట్టుకుని, సబ్సిడీ నిర్మాణాన్ని పునః సమీక్షించాలి. అన్ని ఎరువులపై ఏకరీతీ సబ్సిడీ విధానం తీసుకువచ్చి, సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయం భవిష్యత్తు, భూమి సారవంతత మరియు దేశ ఆహార భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
వీటన్నింటిపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించి, వీటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సైబర్ క్రైమ్ నివారణకు విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన







**ఖమ్మం సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**
ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ -టె-క్నాలజీ ఫర్ ఉమెన్, ఖమ్మంలో సైబర్ -క్రై-మ్, ఇన్ఫర్మేషన్ అండ్ సెక్యూరిటీ- అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం, ఆన్‌లైన్ భద్రతపై జాగ్రత్తలు నేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.
కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ రోజుల్లో డిజిటల్ యుగంలో సైబర్ భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం వాడకంలో జాగ్రత్తలు పాటించకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నాయని తెలిపారు .
ఈ కార్యక్రమంలో సి హెచ్ ఆర్ వి ఫణిందర్ డిఎస్పి సైబర్ -క్రై-మ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో, సైబర్ -క్రై-మ్ అనేది మనందరిని ప్రభావితం చేసే ఒక పెద్ద ముప్పుగా మారింది. ఫిషింగ్, హ్యాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి నేరాలు రోజూ పెరుగుతున్నాయని , వీటిని ఎదుర్కోవడానికి అవగాహన , జాగ్రత్త ముఖ్యమైనవి అన్నారు.
సైబర్ -క్రై-మ్ విభాగం నిపుణులు ఫిషింగ్, ఆన్‌లైన్ మోసాలు, ఐడెంటిటీ- థెఫ్ట్%అ%, పాస్‌వర్డ్ రక్షణ, సేఫ్ బ్రౌజింగ్ పద్ధతులు, ఫిర్యాదు చేసే విధానాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ ఆధునిక డిజిటల్ యుగంలో, సాంకేతికత , ఇంటర్నెట్ వాడకం మన జీవితాల్లో కీలక భాగంగా మారింది. ఇది మనకు అసంఖ్యాకమైన అధ్యయన, కమ్యూనికేషన్, మరియు అభివృద్ధి అవకాశాలను అందించినప్పటికీ, కొన్ని ప్రమాదాలను కూడా ఎదుర్కొంటు-ంది అని తెలిపారు.
కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ సైబర్ -క్రై-మ్ అవగాహన కార్యక్రమం విద్యార్థినులకు ఆన్‌లైన్ లో సురక్షితంగా వ్యవహరించడం, వ్యక్తిగత డేటాను రక్షించడం, మరియు సైబర్ నేరాల చట్టపరమైన ఫలితాలను తెలుసుకోవడం వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పిస్తుందని,
విద్యార్థినులు ఈ అవగాహనాన్ని వారి రోజువారీ డిజిటల్ వాడకంలో అన్వయించి, భద్రతతో , జాగ్రత్తగా ఇంటర్నెట్ వాడకం చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సైబర్ -క్రై-మ్ ఎస్ఐ లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, కళాశాల కు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జనార్ధన్ మరణం సీపీఐ పార్టీకి తీరంలోటు- : ఎమ్మెల్యే కూనంనేని-




**కొత్తగూడెం సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**
: ఉన్నందాస్ గడ్డ శాఖ వన్ సీపీఐ కార్యదర్శి సూరిమేనేని జనార్ధన్ మరణం పార్టీకి తీరని లోటని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే. షాబీర్ పాష అన్నారు. ఉన్నం దాస్ గడ్డ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపిల అధ్యక్షతన ఏర్పాటు -చేసిన సంస్మరణ సభలో వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి సిపిఐ శాఖ సెక్రెటరీగా కొనసాగుతూ అనేక ఒడిదుడుకులు ఎదురైన తను నమ్మిన సిద్ధాంతం కోసం ,తానున్న ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన సూరిమేని జనార్ధన్ మరణం ఆయన కుటు-ంబానికి ,పార్టీకి తీరని లోటని అన్నారు.అనంతరం ఆయన స్నేహితులు సూరినేని కుటు-ంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసిన పుస్తకాలను ఎమ్మెల్యే వారి కుటు-ంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్ ,కంచర్ల జములయ్య ఎస్కే ఫయూం, మునిగడప పద్మ, తూముల శ్రీనివాస్, మండల రాజు, గుత్తుల శ్రీనివాస్, యూసుఫ్, బోయిన విజయ్, సత్యనారాయణ చారి, సావటి స్వామి, ఖయ్యూం ,ఎస్కే జలీల్, మర్రి కృష్ణ ,తోగరు నరేందర్, కమల్ , జి. శంకర్, గంటాడి కోటేశ్వరరావు, బాలాజీ, రత్నకుమారి, మైబూబి, షహీన్ ,విజయలక్ష్మి, -కై-సర్ ,షమీం, కుటు-ంబ సభ్యులు సూరి మేని రామారావు, సూరి మేని భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## సీపీఎం నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**కొత్తగూడెం సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రుగొండ బెం డాలపాడు పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సీపీఎం నాయకులను తెల్లవారుజామున నుండి ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రకటనలో ఖండించారు.సీపీఎం నాయకులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, ఎస్ఏ నబీ, భూక్య రమేష్, పిట్టల అర్జున్న్ జంగిలి వెంకటరత్నం, పెద్దిని వేణు , సత్య, సుల్తానా, ఇతర కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారన్నారు. సీఎ జిల్లా పర్యటనను సీపీఎం స్వాగతించిందని, జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పర్యటన ఉపయోగపడాలని కూడా పార్టీ భావించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని కలిసి ముఖ్యమైన ప్రజా సమస్యలు వివరించడానికి అధికారులు అనుమతి కూడా అడిగినా నిరాకరించారని, ఇది ఎక్కడ ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో లాగానే ఈ ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రులు మంత్రుల పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు చేసి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అరెస్టు చేసిన సీపీఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులను బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మండల కేంద్రంలోని మొట్ట మొదటిసారిగా గణపతి కళ్యాణ వేడుక

## బీసీ కాలనీలో ఘనంగా గణపతి కళ్యాణ వేడుకు మట్టి గణపతికి కళ్యాణ మహోత్సవం జరిపిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

## సన్నాయి మేళాలతో పెళ్లి వాయిద్యాలతో కన్నుల పండుగగా గణపతి కళ్యాణ మహోత్సవం





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 3/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం గ్రామం బీసీ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ముగించుకొని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అర్చక ఆచార్యులు గుగ్గిళ్ళ అరవింద చార్యులు పురోహిత ఆధ్వర్యంలో విగ్నేశ్వర మహారాజు పెళ్లి వరుడుగా అలంకరించి ఘనంగా సన్నాయి వైవిద్య మేళాలతో డప్పు చప్పులతో పుస్తె మట్టెలు ఊరేగింపుగా తీసుకువచ్చి సవ్వండ భక్తుల ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యాలతో మార్మోగిన లోక నాయకుడైన విగ్నేశ్వరునికి భక్తాద దంపతులు పెళ్లి పెద్దలుగా వరుడి తరపున అంబటి పూలమా- రమేష్, బానోతు సునీత,-శ్రీరామ్, కొనుకటి అరుణ,-వెంకటరెడ్డి, వధువు తరపు పెళ్లి పెద్దలుగా యారా వీణ సాగర్, గాడుదుల లలిత- పుల్లయ్య,అపర్ణ- మోహన్ కృష్ణ లు ఇట్టి కార్యక్రమాన్ని దంపతులుగా కూర్చొని మురిసిపోతూ వధూవరులగా అలంకరించుకొని అబ్బురపడుతూ కళ్యాణ మహోత్సవంన్ని కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు భక్తులు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయంగా విజయవంతం చేశారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సమ్మి గౌడ్

## చంద్రు తండా శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ శాశ్వత మండపానికి సమ్మి గౌడ్ చిలువేరు విరాళం






**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 3/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శాశ్వత వినాయక మండపం ఏర్పాటుకు తండా పెద్దలు, అసోసియేషన్ సభ్యులు గత సంవత్సరం అడగగా ఈ ఏడాది ఇస్తానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం అడిగిన వెంటనే స్పందించి కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారు ఏర్పాటు చేసుకున్న శాశ్వత వినాయక మండపానికి విరాళం అందజేసి మాట నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ ఏకదంతుని వినాయక మండపం ఏర్పాటులో నేను భాగస్వామిని అయినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని,మీరు భక్తితో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం పట్ల ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అన్నా అని అడిగిన వెంటనే స్పందించి మాకు విరాళం అందజేయడం మీ ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని అందుకు మా నుండి మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని, ఇలాంటి వ్యక్తి ఏమీ ఆశించకుండా మండల కేంద్రంలోని పలు రకాల కార్యక్రమాలకు సహాయార్థం ముందుండి చేస్తున్నందుకు ఆయనకు మనం ఎల్లవేళలా తోడుండాలని,వారికి వారి కుటుంబానికి విగ్నేశ్వరుడు విగ్నానాలను తొలగించి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో సంపన్నులై ఉండేలా ఆ వినాయకుడి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్ నాయక్,బానోత్ లాలు, బానోత్ రాజు,బానోత్ అశోక్,మాలోత్ బాలు, గుగులోత్ బాలు, బానోత్ హచ్చు,బానోతు రవి,భూక్య బాలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియ ఇవ్వకుండా రైతులను ఏడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి నశించాలి

## బీఎస్పీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్/**
తక్షణమే రైతులకు సరిపడా యూరియ అందుబాటులోకి తేవాలని రైతుల సమస్యలు పట్టించుకొని కాంగ్రెస్ నీ వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని బహుజనుల ఆత్మగౌరవం అభివృద్ధికోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఎస్పీ కి అధికారం ఇవ్వాలని మండల కేంద్రంలోని రైతు సహకార భవన్ చర్ల సొసైటీ నూ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది.రైతులు యూరియ కోసం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ మట్టినే నమ్ముకుని ఉన్న రైతన్నలు ధాన్యం పండించే క్రమంలో లక్షల రూపాయలను వడ్డీలకు సైతం లెక్కచేయకుండా అప్పులు తెచ్చి తిని తినక ఆరుగాలం కష్టించి ఆ పైసలను తను పండించే పంటపై దార పోస్తారని పంట చేతికి రావడం కోసం ఎరువులను పై మందులను పిచికారి చేస్తేనే తప్పా ఆ పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. మరి అలాంటి సమయంలో రైతన్నలకు (యూరియా) ఎరువు బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పులు అరిగేలా సొసైటీ చుట్టు తిరుగుతున్నారని ఇందుకు కారణం కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు. రైతే రాజు రైతు లేకపోతే దేశ అభివృద్ధి లేదు అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. పది ఎకరాలు వరి పంట పండించే రైతుకి ఒక్కటే యూరియా బస్తా ఇస్తానని చెప్పడం సిగ్గుచేటని ఇందుకు ప్రభుత్వం సిగ్గు పడాలని ఆయన అన్నారు. ఎరువు బస్తాల కోసం రైతులను ఈ ప్రభుత్వం కాళ్ల చెప్పులు అరిగేలా తిప్పడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తక్షణమే రైతులకు సరిపడా (యూరియాను) ఇతర ఎరువులను అందుబాటులోకి తెచ్చి రైతన్నలను కాపాడుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి లోబడి బాధిత రైతాంగాన్ని మొత్తం పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని తద్వారా రైతాంగాన్ని కాపాడు కుంటామని ఆయన తెలిపారు. రైతుల పట్ల రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఏమాత్రం లేనటువంటి కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలను రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని అయన పిలుపునిచ్చారు. బహుజనుల ఆత్మగౌరవం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం అహర్నిశలు కష్టపడుతున్న బహుజన సమాజ్ పార్టీని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల కోశాధికారి జహురుద్దీన్, ఈసీ మెంబర్ మడివి నందకిషోర్, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ కుమార్ బాధిత రైతాంగం పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్:**
భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించే ఇన్సూరెన్స్ పెంచిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కు భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి కార్మికులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు్ను చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు స్వామి పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేసిన పట్టించుకోలేదని ఇచ్చిన హామీలు కూడా అమలకు నోచుకోలేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడే యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను 6 లక్షల నుండి 10 లక్షలకు గాను సాధారణ మరణం 1లక్షా నుండి 2 లక్షలు ,శాశ్వత అంగవైకల్యం 5 లక్షలు, పెంచినందుకు చిలువేరు స్వామి హర్ష వ్యక్తం చేశారు. భీమ పెరుగుదలలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపెల్లి చంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతో కార్మిక శాఖ మంత్రి తో పలమార్లు చర్చించి పెరుగుదలకు కృషి చేసినందుకు వారి సేవలు అభినందనీ యమ న్నారు.ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు త్వరగా ఇన్సూరెన్స్ సొమ్ము అందేలా జాప్యం జరగకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.సంక్షేమ పథకాల ద్వారా అందించే మ్యారేజ్ గిఫ్ట్, మరియు మిటర్నటీ బెనిఫిట్ 30 వేల నుండి లక్ష రూపాయల కు పెంచాలని,అలాగే 55 వయసు పైబడిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10వేల పెన్షన్ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే షరీఫ్,బైరి శంకర్, కుసుమ సురేష్, వెంగళ రాములు, కార్మికులు సంతోష్, సారయ్య, రోశయ్య, విష్ణువర్ధన్, సంతోష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# హోమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 3/అక్షరం న్యూస్**
:-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నక్షత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణపతి హోమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 12 జంటలు పాల్గొనడం జరిగినది.హోమంలో పాల్గొన్న వారిలో జాటోత్ సుజాత హరీష్ నాయక్,నర్సింగం రేణుక,వెంకటేశ్వర్లు,రేణికుంట్ల శైలజ సుధాకర్,గొట్టం రాధిక లక్ష్మీనారాయణ,గొట్టం స్రవంతిసుభాష్ చాపల జీవిత మధు,కొండపల్లి లక్ష్మివేణుగోపాల్ రెడ్డి, రేణిగుంట్ల అనసూయ నరసయ్య,వజిన పల్లి సునీత శ్రీనివాస్,భోజన పల్లి రాధిక సతీష్,గొట్టం మౌనిక సతీష్, గొట్టం ఉమా ప్రతాప్ఈ హోమం లో పాల్గొనడం జరిగింది. ఈ హోమానికి కావలసిన పూజా సామాగ్రిని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ అందజేయడం జరిగినది. వారికి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న- జిఎంలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్:**
సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయంలోని మహాగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు ర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పరిసర ప్రాంత ప్రజలు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూరు

## - ఘనంగా సన్మానించిన మండప నిర్వాహకులు



**రామగిరి(పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలోని లొంక కేసారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ఎండి.మంజూరు అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు. తమ గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, వినాయక చవితి, బతుకమ్మ ఉత్సవాల్లో ,హిందువుల పండుగలు ఏవైనా సరే కుల మతాలకు అతీతంగా సొంత ఖర్చులతో వేడుకలు జరిపిస్తూ ఉంటాడు. ఏ చిన్న పనైనా స్వార్థం కోసం చూసుకునే ఈరోజుల్లో ముస్లిం వ్యక్తి అయి ఉండి హిందూ పండుగలను అంగరంగ వైభవంగా జరిపించడం, ఇలాంటి సర్పంచ్ మాకు దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ ప్రజలు అంటున్నారు. అనంతరం మండప నిర్వాహకులు తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజును శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రికకు సహాయం చేయండి

## తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన విద్యార్థిని విద్యార్థిని కుడుదుల రవళికి, హైస్కూల్ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుడుదుల రాజేందర్ రమ్య దంపతుల కూతురు రవళి వారి మరణంతో అనాథ అయింది. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కుడుదుల రవళి యొక్క తండ్రి రాజేందర్ రెండు సంవత్సరాల క్రితం వ్యవసాయంపై చేసిన అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకోగా తల్లి రమ్య కూడా తీవ్ర అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించారు ఇప్పుడు రవళి తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారింది. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో విద్యార్థిని రవళికి పదివేల ఆర్థిక సహాయం చేశారు. అలాగే చెరుకు మహేందర్ రెడ్డి మూడు వేల అయిదు వందల రూపాయలు అందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ విద్యార్థిని రవళి తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమని అన్నారు విద్యార్థినిపై చదువుల కోసం తమకు వీలైన సహాయం చేస్తామని చెప్పారు అనాథ అయిన విద్యార్థిని కుడుదల రవళికి భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం మరియు ప్రజాసంఘాల నాయకులు చేయూతనియాలని పాఠశాల చైర్ పర్సన్ సబ్బు రాజకుమారి సతీష్ ముదిరాజ్ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు ఇ.మాధురి కె.శ్రీనివాస్ రెడ్డి కె. శ్రీవాణి . ఎమ్ ఎ. షకీల్ అహ్మద్ సీమ బేగం జి. ప్రేమలత కె. లక్ష్మణ్ ఎమ్. భూం రావు లు పాల్గొన్నారు

## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్**

వినాయక నవత్రులను పురస్కరించుకొని బుధవారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి రాఘవపూర్ మున్సిపల్ పరిధిలో పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అనంతరం ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయా మండపాల కమిటీ సభ్యులు మహిళలు భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్.జి.ఎఫ్.క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 3, అక్షరం న్యూస్.**

మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులపాటు జరిగిన మండల స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. మండల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్-14 బాలికలు మొదటి బహుమతి, అండర్ -14 బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్- 14 బాలికలు రెండో బహుమతి, అండర్ 17 బాలికలు రెండవ బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-17ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-14 ఇయర్స్ బాలికలు రెండవ బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లంబోదరుడికి 108 రకాల నైవేద్యాలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ - 03(అక్షరం న్యూస్ )**



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లంబోదరులు విశేష పూజలందుకుంటున్నారు. బుధవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రం లో ని శివ కేశవ ఆలయం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన గణపయ్యకు ఆర్య వైశ్య మహిళా లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజల్లో భాగంగా గణనాథుడికి 108 రకాల వంటకాల ను .మహాగణపతికి వేదమంత్రోత్సరణల మధ్య అత్యంత వైభవోపేతంగా మహానైవేద్యం సమర్పించారు. ఆనంతరం స్వామివారిని కొలుస్తు సంకీర్తనలు, చిన్నారుల ఆటపాటలతో సందడి చేశారు.స్వామి యొక్క ఆశీస్సులు మనందరి మీద ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్, మాజీ అధ్యక్షుడు బిక్షపతి, సోమరాజు, సత్తయ్య, శ్రీనివాస్, సతీష్, దినేష్, పద్మజా లావణ్య, వీరమని, దుర్గ వీణ,భవాని, సంధ్య, వరలక్ష్మి, హరిత, హిమ బిందు, రుచిత, స్రవంతి, గోదావరి, సరళ, రాణి శ్రీలత, లావణ్యతో, విజయ, పాటు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేష్ నవరాత్రోత్సవ పూజలు,, అన్నప్రసాద వితరణలు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)**



సెప్టెంబరు 03: గణపతి నవరాత్రోత్సవాలతో అందరిలో మతసామరస్యం వెల్లువిరిసి స్నేహభావం పెరుగుతుందని మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్ అన్నారు. రైల్వే స్టేషన్ వెనుక కాలనీలో వెలుగు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆయన బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో రఘునాథపల్లిపట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ ఆధ్వర్యంలో మహాన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల చిన్నఉపేందర్ ప్రధాన కార్యదర్శి గందె రవిందర్, కోశాధికారి గందె లిరిల్ కుమార్. శ్రీమహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్. పడకంటి రవిందర్, బెలిదెశ్రీనివాస్, ఓరుగంటి శంకర్ లింగం, బచ్చు చిరంజీవులు, వేదకుమార్, గౌరిశంకర్. శంకరయ్య, శ్యాంశెట్టి శ్రీనివాస్, దుదిళ్ల రాజేందర్, పోశనాదం. సోమేశ్వర్. వెంకటరమణ, బచ్చు మురళి,వెలుగు యూత్ సభ్యులు నూనె రాజు, యాకస్వామి. సాంబరాజు, శ్రీకాంత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అండగా పిఆర్టీయు

### త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు

### పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్:**

ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటుందని మంగళవారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం బీటీ నిర్వహించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుండో కోరుతున్న నగదు రహిత చికిత్స కొరకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు ఈనెల 8న జేఏసీతో అధికారుల కమిటీ చర్చించి ఇది విధానాలతో ఉత్తర్వులు జారీ చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు ప్రధానంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వారితో ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపిందని తెలిపారు పెండింగ్ బిల్లులను నెలకు 700 కోట్లు ఇచ్చి వాటిని క్లియర్ చేస్తామని ప్రభుత్వం తెలిపిందని తెలిపారు.. అంతేకాకుండా ఉపాధ్యాయులకు నెలనెలా పదోపిచ్చుటకు కృషి చేస్తామని తెలిపారు సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సహకారంతో నిరంతరం పిఆర్టియుటిఎస్ కృషి చేస్తుందని సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పిఆర్టియు పోరాడుతుందని తెలిపారు కేజీబీవీ ఉపాధ్యాయులకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు కృషి చేస్తుందని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తామని తెలిపారు.. ఓదెల మండల కేంద్రంలో పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో మండల శాఖ అధ్యక్షులు గుంజల హరికృష్ణ గౌడ్ ఇంటికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి గారిని మరియు కరీంనగర్ ఉపాధ్యాయ కాంటెస్టెంట్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిని ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది..శ్రీరాంపూర్ మండలానికి విచ్చేసిన సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్ వారికి హరికృష్ణ దంపతులు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాంటెస్టెంట్ దొంగ మహేందర్ రెడ్డి,పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గండి కృష్ణమూర్తిమరియు కానుగంటి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షుడు ముంజాల హరికృష్ణ గౌడ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు తిరుపతి, పిఆర్టియు మాజీ జిల్లా అధ్యక్షులు నారాయణ పాల్గొన్నారు

## తరగతి గదుల నిర్మాణం, స్టడీ బెంచిల, బహుకరణ







### మహేందర్ సునీత దంపతులను సన్మానించిన గ్రామస్తులు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) సెప్టెంబరు 03 :**

మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను రెండుగదుల నిర్మాణం కోసం ఇదే గ్రామానికి చెందిన సిద్ధి వీరేశం గుప్త జ్ఞాపకార్థం రూ 4.30 లక్షలు 2స్టడీ రూములను స్టడీ బెంచ్ లను అతని కుమారుడు మహేందర్ సునీత ఖర్చు చేశారు, అదేవిధంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి కళాతోరణం నిర్మించారని, గతంలో శివుని దేవాలయం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు అందించారని, గ్రామపంచాయతీకి వాటర్ ప్లాంట్ అందించారని, గ్రామంలో బడి గుడికి సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా వారిని గ్రామస్తులతో పాటు ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, రవీందర్, గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, మహేశ్వరి, హైమ, లావణ్య,కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు

## నాలుగో డివిజన్ వినాయక మండపం వద్ద అన్నదానం






**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఎన్టిపిసి నాలుగో డివిజన్ బాలాజీ స్వీట్ హౌస్ వెనక గల వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్కపాక రాజేశ్వరి- రాజయ్య, గుడిశాల సాంభవి- సాంబమూర్తి దంపతులు పూజ కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ స్వీట్ హౌస్ వారు భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. వారికి బృందావన్ కాలనీ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన 4వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్ అతిథిగా పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో అన్నదాన కార్యక్రమం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండంనగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణపతి వద్ద బుధవారం నిర్వహించిన పూజలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు లైన్లు, రోడ్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ కి సిపిఎం వినతి పత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇందిరమ్మ కాలనీలోని అంతర్గత రోడ్లలో మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా సర్వే చేయడంతో పాటు ఒకటవ డివిజన్ సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరణ చేశారు. ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ ఒకటో డివిజన్ శాఖ కార్యదర్శి కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్లోని ఇందిరమ్మ కాలనీలోని ప్రధాన రహదారులలో సిమెంట్ రోడ్ లు వేస్తున్నందుకు కమిషనర్కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ప్రజలు నివాసం ఉండే అనేక అంతర్గత రోడ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి పైప్లైన్లు వేసి సిమెంట్ రోడ్లు వేయాల్సి ఉన్నది. సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తే, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు బృందం దృష్టికి తెచ్చాను. పార్కు తూర్పు వైపునున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న అంతర్గత రోడ్లలో 33 లైన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి పైపులైను, సిమెంట్ రోడ్లు వేయలేదు. సబ్స్టేషన్ మరియు సిక్వాడలో అంతర్గత రోడ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు కూడా వేయలేదు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా ఇండ్ల ముందు మురికి నీరు గుంటలుగా ఏర్పడి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా తయారైంది. వీటి మూలంగా ప్రజలు అసౌకర్యానికి గురికావడమే కాక అనారోగ్యాల పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీటి పైప్లైన్ వేసి ఉన్నప్పటికీ వాటిలో నీటి సరఫరా చేయడం లేదు. ఇందిరమ్మ కాలనీ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఈరోజు కమిషనర్ గారికి ఇవ్వడం జరిగింది. కమిషనర్ గారు కూడా సానుకూలంగా స్పందించి దశలవారీగా అన్ని రోడ్లు వేయడం జరుగుతుంది. మీరు సూచించిన సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని త్వరలో డ్రైనేజీ, రోడ్లు వేస్తామని వారు తెలిపారు అని లక్ష్మారెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, సిపిఎం ఒకటో డివిజన్ శాఖ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, మరియు డివిజన్ శాఖ సభ్యులు తోట రవీందర్, అక్కపాక శంకర్ పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఎదురు చూపులు.. ఎన్నికల వరుసలు...

## ఆశ్చర్యపోతున్న ఓటర్లు..



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/సెప్టెంబర్-03(అక్షరం న్యూస్)

పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి కనిపిస్తోంది

కాక బాగున్నారా.. మావ ఎక్కడ పోతున్నవు, ఓ అక్క ని బిడ్డ మంచిగా ఉన్నాదా... మంచిగా చదువుతుందా.... బాపు యూరియ దొరికిందా చల్లినవా పొలంలో...తాత పాణం బాగుందా..ఇలా రక రకాల పలకరింపులు తో పల్లెల్లో పులకరిస్తున్నాయి. ఈ యెడు అంత మాట్లాడని వారు, వరుస లు కలుపుతూ పలకరిస్తుండడంతో ప్రజలు ఉబ్బి తబ్బి పోతున్నారు.. కొందరు ఇదేంరా బాబు ఎన్నడూ లేని వీడు వరుసలు కలపుతున్నాడని లోలోపల గోనుగుతున్నారు.. ఓటర్లకు దగ్గర అయ్యేందుకు వివిధ పార్టీల నాయకులు వరుసలు కలుపుకొని జనాలను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు కాగా కొందరు మీరు జిమ్ముక్కులు మాకు తెలుసులే అని అంటున్నారు కొందరు పార్టీతో పనిలేకుండా ఓటర్లను పలకరిస్తూ.. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు.

**కూడగట్టుకుంటున్న మద్దతు**

సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై కన్నేసిన ఆశావహులు ఇప్పటి నుంచే గ్రామాల్లో కలియదిరుగుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న వారంతా యువత, ఆయా కుల సంఘాల పెద్దలను మచ్చిక చేసుకుంటున్నారు. మరి కొంత మంది విందులు ఏర్పాటు చేస్తూ పలుకుబడి ఉన్న వ్యక్తులను తమవైపు తిప్పుకుంటున్నారు. కులాల వారీగా సమీకరణాలను అంచనా వేసుకుంటున్నారు



**నేతల చుట్టూ చెక్కర్లు.**

సర్పంచ్ బరిలో నిలిచేవారి పేర్లు ప్రచారంలోకి వస్తుండడంతో గ్రామాల్లో రోజుకొకరు పోటీ పడుతున్నట్లుగా చెప్పుకుంటున్నారు.తద్వారా ఒకరిని చూసి మరొకరు తయారవుతున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పార్టీల వారీగా టికెట్ల కేటాయింపు ఉండడంతో నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జి, పార్టీ అధ్యక్షులతో నిరంతరం టచ్‌లో ఉంటూ వారి ఆశీస్సులు పొందడానికి పాకులాడుతున్నారు.



**ఓటరు జాబితా ప్రచురణ**

ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీచేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ,ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు,. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరించి ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫొటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేశారు. దీనికి తోడు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పల్లెలో పంచాయతీ సందడి కనిపిస్తుంది.

# భార్యను వేధించిన కేసులో భర్తకు జైలు శిక్ష

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -03(అక్షరం న్యూస్ )**

భార్యను వేధించిన కేసులో భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10000 వేల జరిమానాను సిరిసిల్లజిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రవీణ్ విధించినట్లు గురువారం ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.బీ%ా% రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సదిమెల రామచంద్రం తన భార్య కనకవ్వను తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని,. మద్యం సేవించి గొడవలు పెట్టడంతో పాటు 2016 డిసెంబర్ 2వ తేదీన భార్యను దారుణంగా కొట్టాడని, టార్చ్‌లైట్‌తో దాడి చేసి గాయాలు చేశాడని తెలిపారు.వేధింపులు భరించలేక బాధితురాలు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు నిందితుడు సదిమెల రామచంద్రం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అనంతరం అప్పటి ఎస్.ఐలు చిట్టిబాబు, ప్రవీణ్ చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా, ఎస్.ఐ గణేష్, సీఎంస్ ఎస్.ఐ శ్రవణ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ తో పాటు 12 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.నిందితుడు రామచంద్రం పై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి ప్రవీణ్ మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారిణి సందర్శన.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 3, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ను బుధవారం జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారిణి కల్పన సందర్శించారు. అందులో భాగంగా ప్రాక్టికల్ ల్యాబ్ లను పర్యవేక్షించారు.ఇంటర్ విద్యార్థులతో మమేకమై పరీక్షలు, ఇంటర్ సిలబస్, ప్రాక్టికల్ గురించి కొన్ని సూచనలు,సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ల

# కుంకుమ పూజలో పాల్గొన్న చిలుక సతీష్.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 3, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామం లో హనుమాన్ యూత్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన కుంకుమ పూజలో సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలక సతీష్ బాబు పాల్గొన్నారు.గణనాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి కొమురయ్య ,కోళ్ల జగన్, కొత్తకొండ శ్రీనివాస్ కొయ్యడ మొగిలి,మామిడి స్వామి, మామిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్ గౌడ్. హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎంసిపిఐయు,ఏఐసిటియు, ఏఐకేఎఫ్‌ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 3/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామంలో ఎం సి పి ఐ యు- ఏఐసీటియు -ఏఐకేఎఫ్ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని అమెరికా దేశం ఒత్తిళ్లకు లొంగి ఎత్తివేయడం మూలంగా మన భారత దేశ రైతాంగం ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆయన అన్నారు. పత్తి పంటకు కనీస మద్దతు ధర పదివేల 75 రూపాయలుగా నిర్ణయించి ఇవ్వాలని వారు అన్నారు. పత్తి విస్తీర్ణంలో ప్రపంచంలోనే మన భారతదేశం అతి పెద్దది అని ఆయన అన్నారు.మన భారతదేశంలో మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ లలో ఎక్కువగా పత్తి సాగు అవుతుందని ఆయన అన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వము పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీపత్తిపై 11 శాతం సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు.ఈనాటి ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కేంద్రంలో పాల్గొన్నవారు వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు, నేరడ వీరస్వామి, సముద్రాల మల్లయ్య, రవి, దేగల మల్లయ్య, రాజు ఉప్పరపల్లి గ్రామంలో పాల్గొన్నవారు కంచ వీరయ్య, కంకల శ్రీనివాస్, సకినాల నరేష్, గంట వీరయ్య, ఏ సత్యనారాయణ, యం. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# ''పత్తి'' దిగుమతి సుంకం తగ్గింపు "జీవో" ఉపసంహరించాలి

### :-సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్.కే.ఎం)డిమాండ్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం విధించిన పత్తి దిగుమతి సుంకం వెంటనే తగ్గించే జీవోను ఉపసంహరించుకోవాలని బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా " కేంద్ర, రాష్ట్ర కమిటీ ల పిలుపులో బాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యాన అంతర్గాం మండల తహసీల్దార్ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా "ఎస్.కే.ఎం" జిల్లా నాయకులు ఎల్ భీమయ్య, మేరుగు చంద్రయ్య, గుమ్మడి వెంకన్న, నర్సింగరావు లు మాట్లాడుతూ.. అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం "19ఆగష్టు2025"న "పత్తి" పై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలిగిస్తూ జీవో జారీ చేసిందని, ఈ నిర్ణయం చేయడం వలన రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని దీనిని తక్షణమే వ్యతిరేకించవలసిన అవసరం ఉన్నదని అన్నారు, దీనితోపాటు పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ,,10,075/- లు నిర్ణయించాలని, సంపూర్ణ రుణమాఫీ చేయాలని, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, భారీ వర్షాలకు దెబ్బతిన్న అన్నిరకాల పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, యూరియా కొరకు రైతులు అనేక పాట్లు పడుతున్నారని ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు పోకుండా, పారదర్శకంగా ప్రతి రైతుకు ఎకరాకు 3యూరియా కట్టలు అందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సన్నకారు రైతులకు, కూలీలకు ఉపయోగపడేలా పకడ్బందిగా అమలుచేసి, పనిదినాలను సంవత్సరానికి 100 నుండి 200 లకు పెంచి దినసరి కూలీ రూ,, 600/- లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్, మాస్ లైన్(ప్రజాపంథా)జిల్లా,మండల నాయకులు ఆడెపు శంకర్, కట్ట తేజస్వర్,గొట్టే తిరుపతి, బుదారపు దేవయ్య, పెండ్యాల ఓదెలు, రైతులు కొండ రాజయ్య, ఎల్ సంతోష్, ఇ వైకుంఠం, సి హెచ్ రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తబిత ఆశ్రమంలో ఎన్టీపీసీ సంస్థ ఏజీఎం శ్రీనివాస్ కూతురి జన్మదిన వేడుకలు...!

### కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..!





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ సంస్థ ఏజీఎం తడక శ్రీనివాస్ %-% సృజన దంపతుల కుమార్తె నక్షత్ర జన్మదిన వేడుకలు స్థానిక తభిత ఆశ్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ శ్రీమతి లికందుల సంధ్యారాణిలి విచ్చేసి ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆశ్రమ చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, పిల్లలతో సరదాగా గడిపారు .ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ %-%"మన పుట్టిన రోజులను స్వప్రయోజనాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అనాథలు, ఆశ్రయార్థులు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న పిల్లలతో పంచుకోవడం ఒక గొప్ప మానవీయ విలువ అన్నారు.ఈ రోజు నక్షత్ర పుట్టినరోజు వేడుకలు తబిత ఆశ్రమంలో జరుపుకోవడం ద్వారా పిల్లల హృదయాల్లో సంతోషం నింపబడింది అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలి" అని పేర్కొన్నారు.అలాగే తడక శ్రీనివాస-సృజన దంపతులను అభినందిస్తూ, నక్షత్రకు విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.. జక్కన బాలు,బూడిద హర్ష,తోట రవి, కర్ణాకర్ మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు .

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వినతి పత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గ్రామపంచాయతీ కార్మికులు గత పెండింగ్ వేతనాలు చెల్లించాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అందరికీ గ్రీన్ ఫౌండ్ ద్వారా వేతనాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ . ఆడారి.నర్సింగరావు. కోశాధికారి దొంతుల పోచం.గ్రామపంచాయతీ అధ్యక్షులు మలేం.సురేష్ . ప్రధాన కార్యదర్శి.తుడూరి.శ్రీనివాస్ .పెంద్రు మల్లారెడ్డి.పశువుల.భీమయ్య. వరాల శ్యామ్ బాణాల రాజేష్ .దుర్గం శంకర్ కరుణాకర్ మల్లేష్.లక్ష్మి గ్రామపంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మ్యాంగో జ్యూస్ తాగుతున్నారా..

### ఈ 7 సమస్యల్లో ఏ ఒక్కటి ఉన్నా ప్రమాదమే..



మామిడి పండు చాలామందికి ఫేవరెట్ ఫ్రూట్. అందుకే ఎండల బాధ తట్టుకోలేమని తెలిసీ వేసవి ఎప్పుడెప్పుడొస్తుందా అని ఆశగా ఎదురుచూస్తారు. కానీ, ఈ 7 సమస్యలు ఉన్నవారు పొరపాటున కూడా మ్యాంగో జ్యూస్ తాగకూడదు. ఏం కాదని తాగితే జరిగేది ఇదే.

పండ్లలో రారాజు మామిడి అంటే చాలా మందికి ఇష్టం. వేసవిలో వచ్చే ఈ జ్యుసి తీపి పండు కోసం ప్రజలు ఏడాది పొడవునా ఆసక్తిగా ఎదురు చూస్తారు. మామిడి పండ్లు రుచిలో కొన్ని తియ్యగా, కొన్ని పుల్లగా ఉన్నా దీంతో జ్యూస్ చేస్తే మాత్రం అద్భుతంగా ఉంటుంది. ఈ పండ్లను విడిగా ఎక్కువగా తింటే వేడి చేస్తుందనో.. కూల్ కూల్ గా మామిడి పండ్ల రుచిని ఆస్వాదించాలనే కోరిక వల్లో మామిడి పన్నా, మామిడి షేక్ మొదలైన ఐటెమ్స్ చేసుకుంటారు. వాస్తవానికి మ్యాంగో రుచిలోనే కాదు. పోషకాల్లోనూ రారాజే. ఇందులోని పోషకాలు ఎండకాలంలో శరీరాన్ని చల్లబర్చి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. ఎంతో రుచిగా ఉండే ఈ పండును జ్యూస్ చేసుకుని వీరు తాగితే మాత్రం ఆరోగ్య ప్రయోజనాలు దక్కడానికి బదులు హాని మాత్రమే కలుగుతుంది. పొరపాటున కూడా మ్యాంగో షేక్ తాగకూడని ఆ 7 మంది ఎవరో తెలుసుకుందాం.

దయాబెటిస్..మామిడికాయ షేక్‌లోని సహజ చక్కెర (ఫ్రక్టోజ్), కు తోడుగా తియ్యదనం కోసం వాడే చక్కెర కంటెంట్ కుడా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అమాంతం పెరుగుతాయి. అందుకే డయాబెటిస్ ఉన్న రోగులు మామిడి పళ్ల రసం తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

అలెర్జీలు..కొంతమందికి మామిడి పండ్లు లేదా పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్) అలెర్జీ కావచ్చు. అటువంటి పరిస్థితిలో మామిడి జ్యూస్ తాగిన తర్వాత చర్మంపై దద్దుర్లు, దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కొంటారు.

ఊబకాయం..

మ్యాంగో షేక్‌లో చక్కెర, క్రీమ్ లేదా ఐస్ క్రీం జోడించడం వల్ల కేలరీల సంఖ్య పెరుగుతుంది. ఇది ఊబకాయం పెరగడానికి కారణమవుతుంది. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులు దీనిని పరిమిత పరిమాణంలోనే తీసుకోవాలి.


జీర్ణ సమస్యలు..మామిడి పళ్ల రసంలో ఉండే ఫైబర్, పాల కంటెంట్ కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా సున్నితమైన కడుపు ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. జీర్ణక్రియ సరిగా లేని వారు గ్యాస్, ఉబ్బరం లేదా విరేచనాలతో బాధపడవచ్చు.

కిడ్నీ రోగులు..మామిడిలో ఉండే అదనపు పొటాషియం అప్పటికే మూత్రపిండాల వ్యాధితో బాధపడున్న వారి సమస్యలను మరింత పెంచుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల రక్తంలో పొటాషియం స్థాయి చాలా ఎక్కువగా ఉంటే (హైపర్‌కలేమియా), కండరాల బలహీనత, హృదయ స్పందన రేటులో అసమానత ఏర్పడుతుంది. ఇతర తీవ్రమైన సమస్యలు రావచ్చు.

దంత సమస్యలు..మామిడి జ్యూస్‌లో చక్కెరతో పాటు ఆమ్ల స్వభావం ఎక్కువే. ఇది ఎక్కువగా తాగితే దంతాల ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది తాగాక నోటిలోని బ్యాక్టీరియా పంటి ఎనామిల్‌ను బలహీనపరిచే ఆమ్లాలను ఉత్పత్తి చేయడే కారణం. ఇక అప్పటికే కావిటీస్ లేదా సున్నితమైన దంతాలతో బాధపడుతున్న వ్యక్తులలో సర్వసాధారణం.

దగ్గు.. మామిడి జ్యూస్ తయారు చేయడానికి చల్లటి నీరు, ఐస్ ఉపయోగిస్తారు. అందువల్ల దగ్గు, జలుబు లేదా గొంతు నొప్పి సమస్యను పెరగవచ్చు. అందుకే మ్యాంగో షేక్ తాగే ముందు వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించండి.

## షుగర్ కంట్రోల్ కోసం.. రాందేవ్ బాబా చెప్పిన 5 చిట్కాలు..



ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారిని భయపెడుతున్న అతి పెద్ద సమస్య డయాబెటిస్. మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, అసహజ జీవనశైలి కారణంగా నేటి యువతలో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం పెరిగింది. తొలినాళ్లలో సాధారణ సమస్యగా కనిపించినా తగినంత శ్రద్ధ తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చు. ప్రతిరోజూ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో పెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటూనే ఉండాలి. సరైన సమయంలో నియంత్రించకపోతే మూత్రపిండాలు, గుండె, రక్తపోటు లేదా కంటి చూపు ఇలా శరీరంలోని ఎన్నో ప్రధాన అవయవాలను షుగర్ తినేస్తుంది. ఈ సమస్యను దాని మూలాల నుంచి నిర్మూలించడానికి, దీర్ఘకాలికంగా షుగర్ లెవల్స్ అదుపులో పెట్టుకునేందుకు స్వామి రామ్‌దేవ్ బాబా కొన్ని సహజ టిప్స్ చెప్పారు. ఆయన సూచించిన ఈ కింది 5 చిట్కాలు అనుసరించి ఆరోగ్యంగా ఉండండి.

1) మజ్జిగతో కలబంద

కలబందను మజ్జిగతో కలిపి తినడం ద్వారా కూడా రక్తంలో చక్కెర స్థాయిని సాధారణీకరించవచ్చు. ముందుగా కలబంద నుంచి తాజా ముక్కలను కోయండి. తర్వాత దాని గుజ్జును మజ్జిగలో కలిపి త్రాగాలి.

2) త్రిఫల పొడి

త్రిఫల పొడి అనేక సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందటానికి, పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా మంచిది. త్రిఫల పొడి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

3) యోగా

మధుమేహం నుంచి బయటపడేందుకు స్వామి రామ్‌దేవ్ ప్రతిరోజూ కపాలభాతి, అనులోమ్-విలోమ్, భస్త్రిక, భ్రమరి, ఉద్గీత్, ఉజ్జయి ప్రాణాయామం చేయాలని సూచించారు. ఈ యోగాసనాలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి పనికొస్తాయి.

4) వీటిని తేనెతో కలిపి తాగాలి

శరీరంలో పెరిగిన చక్కెర స్థాయిని నియంత్రించడానికి ఉల్లిపాయ రసం, నిమ్మరసం, అల్లం రసం, వెల్లుల్లి రసం ఒక్కొక్క చెంచా తీసుకుని బాగా ఉడికించి చిక్కగా చేసుకోవాలి. తరువాత అందులో సమాన పరిమాణంలో తేనె కలిపి పక్కన పెట్టుకోండి. రోజూ ఒక చెంచా తాగుతూ ఉండండి. ఇది డయాబెటిస్‌తో పాటు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

5) ఈ రసం ప్రయోజనకరంగా ఉంటుంది

మధుమేహాన్ని ఎదుర్కోవడానికి స్వామి రామ్‌దేవ్ వివిధ నివారణలను తెలిపారు. ఒక కాకరకాయ, ఒక దోసకాయ, ఒక టమోటాతో పాటు 10-12 సతత హరిత పువ్వులు, కొంత కలబంద, అశ్వగంధ, తులసి, ఉసిరి, తిప్పతీగ కలిపి రసం తయారు చేసుకోవాలి. ఈ ద్రావణాన్ని రోజూ పరగడుపునే ఖాళీ కడుపుతో తాగాలి. ఒకవేళ మీకు అన్ని పదార్థాలు అందుబాటులో లేకపోతే దోసకాయ, కాకరకాయ, టమోటాలతో కూడా రసం తయారు చేసుకోవచ్చు.




## ప్రపంచ టాప్ 100లో హైదరాబాద్ విమానాశ్రయం

నిభారత విమానయాన రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. పచ్చగా కళకళలాడుతూ, పరిశుభ్రంగా కనిపించడంలో దేశంలోని విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పోటీ పడుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 100 విమానాశ్రయాల జాబితాలో మన దేశంలోని నాలుగు విమానాశ్రయాలకు స్థానం దక్కింది. అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ రేటింగ్ సంస్థ స్కైట్రాక్స్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 56వ స్థానంలో నిలిచింది. పరిశుభ్రత, స్నేహపూర్వకంగా వ్యవహరించే సిబ్బంది, ప్రయాణికుల అనుభూతిపరంగా ఈ ర్యాంకు దక్కించుకుంది. దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయంగా పేరొందిన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునిక టెర్మినల్స్, కళాకృతుల ప్రదర్శన, సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, మంచి కనెక్టివిటీతో 32వ స్థానంలో నిలిచింది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం 48, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం 73 స్థానాల్లో నిలిచాయి. టాప్ 100లో స్థానం సంపాదించడమే కాదు...గత ఏడాదితో పోల్చితే మన విమానాశ్రయాలు ర్యాంకింగ్‌ను కూడా గణనీయంగా పెంచుకున్నాయి.

ఢిల్లీ విమానాశ్రయం గత ఏడాది 36వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 32వ స్థానానికి ఎగబాకింది. అలాగే హైదరాబాద్ విమానాశ్రయం ర్యాంకింగ్ గత ఏడాదితో పోల్చితే 59వ స్థానం నుంచి 56వ స్థానానికి ఎదిగింది. అయితే ప్రపంచ టాప్ 20 విమానాశ్రయాల్లో మాత్రం మన దేశానికి చెందిన ఏ విమానాశ్రయానికి స్థానం దక్కలేదు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన విమానాశ్రయంగా సింగపూర్‌కి చెందిన చాంగి ఎయిర్‌పోర్ట్ నిలిచింది. విలాసవంతంగా కనిపిస్తూ సౌకర్యం, వినోదంలో కూడా తిరుగులేనిదిగా పేరొందిన ఈ విమానాశ్రయానికి ఈ స్థానం దక్కడం ఇది 13వ సారి.

## శుక్రవారం భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్‌మార్కెట్లు వారాంతాన్ని(శుక్రవారం) భారీ లాభాలతో ముగించాయి. ఈ ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు మార్నింగ్ సెషన్ అంతా లాభాల బాటలోనే పయనించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొంతమేర తగ్గినప్పటికీ మళ్లీ పుంజుకుని భారీ లాభాలతో మార్కెట్లు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చవి చూడటం విశేషం. ఇక, బీఎస్ఈ సెన్సెక్స్1310.11 పాయింట్లు (1.77 శాతం) లాభపడి 75,157.26 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం పెరిగి 22,828.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో 47 షేర్లు లాభాల్లో ముగియటం నేటి ట్రేడింగ్ లో విశేషం. టాటా స్టీల్ 4.84 శాతం, జేఎస్డబ్ల్యూ స్టీల్ 4.81 శాతం, కోల్ ఇండియా 4.51 శాతం, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 4.43 శాతం లాభాలతో టాప్ గెయినర్లుగా ఇవాళ నిలిచాయి. ఇక, బీఎస్ఈ మిడ్ క్యాప్ 1.84 శాతం, స్మాల్ క్యాప్ 3.04 శాతం పెరిగాయి.



# బిజినెస్

## ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి పసడి ధరలు..



ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి పుంజుకున్నాయి. ఈ క్రమంలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఈ రోజు (ఏప్రిల్ 11) బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఈరోజు (ఏప్రిల్ 11న) కూడా పుంజుకున్నాయి. పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య యుద్ధ ఉద్రిక్తతల మధ్య కొనుగోళ్లు భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో జూన్ 5న జరిగిన బంగారం ఇండెక్స్ ఈరోజు 10 గ్రాములకు రూ.92,463 వద్ద ప్రారంభమైంది. ఇది మునుపటి ముగింపు రూ.92,033 నుంచి రూ.430 పెరిగింది. చివరికి ఇది 977 లేదా 1.06 శాతం లాభంతో రూ.93,010 వద్ద ట్రేడవుతోంది. ఆ క్రమంలోనే ఇది రూ.93,736 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని చేరుకుంది.

గత ముగింపు కంటే.. అదేవిధంగా మే 5, 2025న వెండి ఫ్యూచర్స్ కూడా ఈరోజు లాభల్లో కొనసాగింది. %వీజశ%లో ఈ ఒప్పందం కిలోకు రూ.92,000 వద్ద మొదలై, ఇది గత ముగింపు రూ.91,595 నుంచి రూ.405 లాభపడింది. ఇది మునుపటి ముగింపు కంటే రూ. 703 లేదా 0.77 శాతం లాభం పొందడం విశేషం. ఈ క్రమంలో ఇది రూ. 92,000 కనిష్ట స్థాయిని, రూ. 92,588 గరిష్ట స్థాయిని తాకింది.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర..మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో %జూవీజుశ% బంగారం ధర ట్రాయ్ ఔన్సుకు దాదాపు %వి%3,2-7.2 వద్ద ట్రేడవుతోంది. బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 3,200 మార్కును దాటడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉదయం 10:45 గంటలకు స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు 3,195.83గా ఉంది.

ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలను ఇక్కడ చూద్దాం.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,550కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,600గా ఉంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.హైదరాబాద్, విజయవాడలో కూడా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.కోల్‌కతాలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,400 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 వద్ద ఉండగా, 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది

వెండి ధరలు,..దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,100గా ఉంది.ముంబైలో ఈ విలువైన లోహాన్ని కొనడానికి వినియోగదారులు ఈరోజు కిలోకు రూ. 97,100 చెల్లించాల్సి ఉంటుందికోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 98,000, చెన్నైలో ఈ విలువైన లోహం ధర కిలోకు రూ. 1,08,000 స్థాయిలో ఉంది.హైదరాబాద్, విజయవాడలో కూడా కేజీ వెండి ధర రూ. 1,08,000గా ఉంది.

## ముఖ్యమంత్రి భద్రాద్రి కొత్తగూడెం పర్యటన లో దామరచర్లలో జరిగిన భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/3 సెప్టెంబర్ /అక్షరం న్యూస్:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం దామరచర్ల లో భారీ బహిరంగ సభ లో పాల్గొన్నారు, వారితోపాటు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, సూపర్వైజర్లు,డిఎల్ఆర్ కార్మికులు,మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేశారు

## 9 వ వార్డులోని కమ్యూనిటీ హాల్ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

**చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కి వినతి**



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని 9వ వార్డు పరిధిలో గల కమ్యూనిటీ హాల్ స్థలం అక్రమనకు గురవుతున్నందున, ఇట్టి స్థల విషయంపై స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రము అందచేశారు. ఇట్టి స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అట్టి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరినారు.

ఇట్టి కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు,ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్ ,మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్ , మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ,వడ్లూరి నరేష్, మాజీ ప్రజా ప్రతినిధి కల్లెపెల్లి కనకయ్య , పట్టణ ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్ , కొత్తూరి దినేష్ , అనంతుల నరేష్ , కడారి హరీష్, కొత్తపెల్లి కుమార్ , కొత్తూరి కార్తీక్, తప్పట్ల కరుణాకర్ , పెద్దెల్లి జగదీష్, కాంపెల్లి బంటి ,పులిపాక సాయి కుమార్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చిందంటే నిలబెట్టుకునే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం..






- **రాష్ట్రంలో పేదవారి ఆత్మగౌరవం, భరోసా, భద్రతే లక్ష్యంగా, సకలజనుల సంక్షేమమే ధ్యేయంగా మన ప్రభుత్వం పని చేస్తుంది.**
- **రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /3 సెప్టెంబర్/ అక్షరం న్యూస్
అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిచే, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశాలు చేయించడం జరిగింది. గృహ ప్రవేశం చేసిన ఆడబిడ్డలు బచ్చల నర్సమ్మ, రమణమ్మ కుటుంబాలకు చీరలను బహూకరించి, గృహ ప్రవేశం చేసిన సందర్భంగా ఆడబిడ్డలకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. అనంతరం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పైలాన్‌ను ముఖ్యమంత్రి గారితో కలిసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం చంద్రుగొండలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది.నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను పురుగుల్లాగ చూసింది. కమిషన్లు వస్తాయనుకుంటేనే పని చేసింది. కానీ నేడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని పేదోడి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదవారిని దేవుడితో సమానంగా, వారి ఆత్మగౌరవాన్ని కాపాడే కోణంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాం గత పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన అనాటి దొరగారికి పేదలకు ఇండ్లు కట్టించాలన్న



సోయి రాలేదు.. మీ అందరి దీవెనలతో ఏర్పడిన మన ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. ప్రతి నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నాము, గత ఏడాది ఇదే ప్రాంతంలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున అందించి. దేశంలోనే ఎక్కడ లేని విధంగా 13 వేల చెంచులు, ఉప కులాల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగింది.అశ్వారావుపేట నియోజకవర్గానికి అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్న సిఎం రేవంత్‌రెడ్డి



గారి సూచనలతో అదనంగా 1000 ఇండ్లతోపాటు ఐటిడిఎ పరిధిలో ఉన్నందును మరో 2500 ఇండ్లు అదనంగా మంజూరు చేశాం. ప్రతి సోమవారం ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుంచి బటన్ నొక్కుతూ నిర్మాణ స్థాయి మేరకు ప్రతి ఇంటికి లబ్దిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నాం.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 23లక్షల ఇండ్లు నిర్మించగా ఇప్పుడు మళ్లీ అదేవిధంగా ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇండ్లు లేని

ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారే మళ్ళీ ఈరోజు గృహప్రవేశాలకు రావడం ప్రజాపాలనకు నిదర్శనం.పేదవారి కలలను నిజం చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇదే ఒరవడిని రానున్న మూడేళ్లలో కొనసాగిస్తాం.. రాబోయే రోజుల్లో అరులైన పేదలందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతాం. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దత్తత తీసుకున్న వాసాలమర్రికి రోడ్లు వేస్తాం, ఇండ్లు కట్టిస్తామని దగా చేశారు. అదే గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 119 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. అంతే కాదు కెసిఆర్ గారి సొంత గ్రామమైన చింతమడకలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. గత బిఆర్ఎస్ పాలకులు మాటలు చెప్పారే కాని చేతలు మాత్రం మరిచారు. బెండలపాడు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి గారు, పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురాం రెడ్డి గారు, బలరాం నాయక్ గారు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, కోరం కనకయ్య గారు, రాందాస్ నాయక్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, మట్టా రాగమయి దయానంద్ గారు, జిల్లా కలెక్టర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.




# పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది



- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు**
- **ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/3 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా



ఏర్పాటు చేసుకున్న సభ ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం

ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం

పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు.. ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు

ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా.. పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారు పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది

పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు రేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారు ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది



ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు.. వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు 2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా..ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా? బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023 న బండరాయితో మోది బొంద పెట్టారు.మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండి

అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి

అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉంది. మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే.. విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది చదువుకోండి.. చదువుకు ఏం కావాలో నన్ను అడగండి ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది.





# ప్రధాన మంత్రి ధన్- ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ %డ% టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /3 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ %డ% టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారిని కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావు , రెసిడెంట్ కమిషన్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ జిల్లాల చేర్పు కోసం విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్ %డ% టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారిని కలిసి, తాజాగా ప్రారంభమైన ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం రూ.24,000 కోట్ల వార్షిక వ్యయంతో, ఆరు సంవత్సరాలపాటు అమలు చేయబోతున్న ఈ యోజన 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పనితీరు చూపుతున్న జిల్లాలకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని ప్రశంసించారు. ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, నీటిపారుదల, నిల్వ, విలువవృద్ధి వంటి అంశాల్లో ఇది ఒక చారిత్రాత్మక పథకమని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను లక్ష్య జిల్లాల జాబితాలో చేర్చాలని అభ్యర్థించారు. ఈ జిల్లాలు వర్షాధార పద్ధతులపై అధికంగా ఆధారపడిన, తక్కువ ఉత్పాదకత కలిగిన, బలహీన రైతు వర్గాలను కలిగి ఉన్నాయి. కాబట్టి వీటిని పిఎండిడికేవై లో చేర్చడం వలన తెలంగాణ రైతుల సంక్షేమమే కాకుండా దేశవ్యాప్తంగా ఆహార భద్రత, విలువవృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడుతుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తన రాష్ట్ర పథకాలతో పూర్తి అనుసంధానం చేస్తూ, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ యూనివర్శిటీలు భాగస్వామ్యంతో బలమైన జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేస్తుందని, అలాగే డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను నిర్ధారిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆయిల్ పామ్ రైతుల రక్షణ %-% దిగుమతి సుంకం పునరుద్ధరణ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ %-% ఆయిల్ పామ్ అమలు క్రమంలో తెలంగాణ చేసిన కృషిని వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1.06 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశంలోనే అత్యధిక విస్తీర్ణం తెలంగాణదేనని తెలిపారు. దాదాపు 72 వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడుతున్నారని గుర్తు చేశారు.

అయితే, ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్ పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5% నుంచి 16.5%కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని, దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ గెలల టన్నుకు కనీస మద్దతు ధర రూ. 25000 వచ్చేలా 2018లో ఉన్నట్లుగా 44% దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించేలా చొరవ తీసుకోవాలని కోరారు.

వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ మినహాయింపు కోసం విజ్ఞప్తిఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12% జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం, ఉద్యానవన రంగాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, రైతులకు ఆధునిక యంత్రాలు మరియు నీటిపారుదల సాంకేతికత అందుబాటులో ఉంటే ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై 12% జీఎస్టీ విధించడం, రైతులపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని, ముఖ్యంగా చిన్న మరియు సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారని మంత్రి గారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా, వ్యవసాయంలో యాంత్రీకరణ, ఆధునిక పద్ధతుల వినియోగం మందగిస్తుందని వివరించారు.

రైతులపై ఆర్థిక భారం తగ్గించడానికి, ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా, చిన్న రైతులు కూడా సాంకేతికతను ఉపయోగించుకునేందుకు వీలుగా, ఉత్పాదకతను పెంచి దేశ ఆహార భద్రత మరింత బలపడేదిశగా ఉండాలంటే ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12% జీఎస్టీని మినయించేలా చొరవ చూపించాలని మంత్రి లేఖ ద్వారా కోరారు.

### ఎరువుల సబ్సిడీ పెంపుపై విజ్ఞప్తి

అదేవిధంగా ఫాస్ఫేటిక్ మరియు పొటాషిక్ ఎరువులపై సబ్సిడీ పెంపు అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ విధానం వల్ల యూరియాపై ఎక్కువ సబ్సిడీ ఉన్నందున, రైతులు దానిని విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఫలితంగా భూమిలో నత్రజని అధికమై, ఫాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాల వినియోగం తగ్గిపోతుందని ఆయన వివరించారు. దీనివల్ల నేలలో పోషక సమతుల్యత దెబ్బతింటోందని, పంట దిగుబడులు కూడా దీర్ఘకాలంలో పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, 4:2:1 నత్రజని, ఫాస్పరస్, పొటాషియం సిఫార్సు నిష్పత్తి పూర్తిగా చెడిపోయి 2018-19లో 6.6:2.6:1కి పడిపోయిందని, ఇది రైతులకు మరియు దేశ ఆహార భద్రతకు ప్రమాదకరమని గుర్తు చేశారు. తక్కువ ధరలో యూరియా లభించగా, అంతర్జాతీయ ధరల ప్రభావంతో ఫాస్పరస్, పొటాషియం ఎరువులు ఖరీదుగా మారుతున్నాయని తెలిపారు.

ఈ పరిస్థితుల్లో రైతులు సమతుల్య ఎరువుల వినియోగం చేయలేకపోతున్నారని, దీని వల్ల నేల సారవంతత తగ్గి, పంటలలో పోషకాల శోషణ సరిగా జరగడం లేదని వివరించారు. అలాగే పర్యావరణానికి కూడా ప్రమాదకరమైన నైట్రేట్ లీచింగ్, గ్రీన్ హౌస్ గ్యాస్ ఉద్గారాలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. పాస్పరస్ , పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలి. అంతర్జాతీయ ధరల మార్పులను దృష్టిలో పెట్టుకుని, సబ్సిడీ నిర్మాణాన్ని పునః సమీక్షించాలి. అన్ని ఎరువులపై ఏకరీతీ సబ్సిడీ విధానం తీసుకువచ్చి, సమతుల్య ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయం భవిష్యత్తు, భూమి సారవంతత మరియు దేశ ఆహార భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటన్నింటిపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించి, వీటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు బిజిలి కనుకయ్యకి సన్మానం



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)

బుధవారం రోజున ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చొప్పదండి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బిజిలి కనకయ్య ని ధర్మారం మండల మండల పరిషత్ అధికారి (ఎంపీవో) కొలపూరి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు.

ఇట్టి కార్యక్రమంలో ఐకేపీ సీసీ మాచర్ల లక్ష్మణ్ , మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్ ,అంబేద్కర్ యువజన సంఘము పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్,పట్టణ మాజీ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ , కొత్తూరి సుధాకర్,బిసి సంక్షేమ మాజీ మండల అధ్యక్షులు చల్ల కృష్ణ , న్యాతరి వెంకటస్వామి,మండల యువకులు దీకొండ హరీష్ , కొత్తూరి కార్తీక్ , కొత్తూరి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీవో నూతన భవన నిర్మాణానికి కృషి.

**రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్.**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 03/అక్షరం న్యూస్ :

ఆర్టీవో నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కేసి క్యాంప్ లోగల ఆర్టీవో కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఎంవిఐ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరంఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నూతన ఆర్టీవో భవన నిర్మాణం కొరకు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, వీలైనంత త్వరగా ల్యాండ్ అలొకేషన్ చేపించి భవన నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరు రాహుల్, అర్జున్, గౌతమ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి తోపాటు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలి సంఘం (సిఐటియు) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

**-హమాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యు శ్రీనివాస్**




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 03/అక్షరం న్యూస్:

కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల హమాలీ సంఘం (సిఐటియు) జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిఐటియు మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు అన్ని మండలాల హమాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యు శ్రీనివాస్ పాల్గొన్నారు. హమాలి సంఘం జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యు శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుంది అదేవిధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని అన్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19, 21, 24, 29, కి విరుద్ధమైనది చట్టాలు అమలు జరుగుతే కార్మిక సంఘాలు ఏర్పాటు అష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బైరా సారాలు శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిరీక్షణ నిర్వర్యం అవుతుందని, కావున పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని పనిభారం తగ్గించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ ఈ మహాసభలలో చర్చించి రాబోవు రెండు సంవత్సరాల కాలం లో పోరాటాలకు కార్యచరణ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జమ్మికుంట మండలం నూతన హమాలి యూనియన్ కమిటీ ఎన్నుకున్నారు. ఆల్ మండల హమాలి యూనియన్ మండల అధ్యక్షులుగా జక్కుల రమేష్ యాదవ్, కార్యదర్శి ముద్దమల్ల కుమార్, కోశాధికారి రాచపల్లి ఐలయ్య, కమిటీ సభ్యులు చల్ల కుమార్, ఎం రాజయ్య, మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



# జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

**సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/3 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

వనం దాస్ గడ్డ శాఖ వన్ సిపిఐ కార్యదర్శి సూరిమేనేని జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని కొత్తగూడెం శాసనసభ్యులు ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష అన్నారు. ఉన్నం దాస్ గడ్డ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపిల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంస్మరణ సభలోవారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సిపిఐ శాఖ సెక్రెటరీగా కొనసాగుతూ అనేక ఒడిదుడుకులు ఎదురైన తను నమ్మిన సిద్ధాంతం కోసం ,తానున్న ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన సూరీమేని జనార్ధన్ మరణం ఆయన కుటుంబానికి ,పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం మనమందరం కట్టుబడి ఉండి ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. అనంతరం ఆయన స్నేహితులు సూరినేని కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసిన పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ ,కంచర్ల జములయ్య ఎస్కే ఫయుం జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి, ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం బ్రాంచ్ పార్టీ నిర్మాణ బాధ్యులు మండల రాజు రామవరం బ్రాంచ్ సహాయ కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ యూసుఫ్, బోయిన విజయ్, సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు సావటి స్వామి, ఖయ్యూం ,ఎస్కే




జలీల్, మర్రి కృష్ణ ,తోగరు నరేందర్, కమల్ , జి శంకర్, గంటాడి కోటేశ్వరరావు,బాలాజీ, మహిళా సంఘం నాయకురాలు రత్నకుమారి, మైబూబి, షహీన్ ,విజయలక్ష్మి, కైసర్ ,షమీం, కుటుంబ సభ్యులు సూరి మేని రామారావు, సూరి మేని భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు



## హుజురాబాద్ కాకతీయ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం



కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 03/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణం లోని కాకతీయ కళాశాలలో కరీంనగర్ సైబర్ సెక్యూరిటీ బృందం సైబర్ నేరాల గురించి, వాటి పర్యవసానల గురించి, అలాగే ఆన్లైన్ గేమ్స్ గురించి, డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు. వాటి లక్ష్యాలు గురించి చెప్పారు. సైబర్ బెదిరింపుల గురించి ప్రజలలో అవగాహన పెంచడం,ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండటానికి వ్యక్తులకు సాధికారత కల్పించడం,సంస్థలు తమ డేటా, నెట్‌వర్క్‌లను హానికరమైన దాడుల నుండి రక్షించుకోవడంలో సహాయపడటం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



## గిరిజన ప్రజా ప్రతినిధులు స్పందించాలి



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 3.

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుయుక్తి విషయంలో లంబాడి ప్రజా ప్రతినిధులు స్పందించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి హరి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాస్తు నాయక్ లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో 18 కోట్లకు పైగా బంజారాలు కలిగి ఉన్నారని,వారు అంత గిరిజన జాతికి చెందిన వారని 1976 లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించి ఎస్టీ జాబితా లో కలిపారని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా చట్ట ప్రకారంగా సుగాలి లంబాడీలను ఎస్టీ ట్రైబ్స్ లో కలిపారని, ఇప్పుడు దానిని వ్యతిరేకించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావుల వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉంటున్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత, కేవలం లంబాడీల ఓట్లతో గెలిచానని అనేక సభల్లో చెప్పి ఇప్పుడు లంబాడీలను మోసం చేస్తున్నారని, ముమ్మాటికి రేవంత్ రెడ్డి లంబాడీల ద్రోహి అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లంబాడీల ఓట్లు కీలకంగా ఉన్నాయని భావించి, లంబాడీలును విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా లంబాడి జాతి ప్రజలారా మేల్కొని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న లంబాడి ప్రజాప్రతినిధులు కనీసం సోయలేకుండా వ్యవహరిస్తున్నారని,మీకు లంబాడి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. నవంబర్ లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడీల భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో గోర్ సిక్వాడీ జిల్లా అధ్యక్షులు బిచ్చ నాయక్ , ఎల్ హెచ్ పీఎస్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ బాయి,రాష్ట్ర వికలాంగుల విభాగం అధ్యక్షుడు రామదాసు నాయక్,కార్మిక విభాగం మంగిలాల్ నాయక్,వాంకుడు హరికృష్ణ ,అజ్మీర కోటేష్, స్వర్ణలత, మాలోత్ లక్ష్మీబాయి గుగులోతు మంగలాల్, బానోత్ రాందాస్, బుక్యా శ్రీను, బానోత్ రాంజీ ,శ్రీను నాయక్, బానోత్ సీతారాం,కిరణ్,వెంకన్న, మోహన్, నాగేష్ నాయక్,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదు... సీఎం రేవంత్ రెడ్డి

- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం
- పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి
- ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పన
- చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి,రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘు రాం రెడ్డి లతో కలిసి బుధవారం ఆ పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి గారికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూలి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని సీఎం తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు. పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్ధతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు హౌసింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

పేదరికం తమకు ఎక్సర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి



చేస్తున్నామని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లుఅందించామని అన్నారు. గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష



పార్టీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. 25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రి వర్యులను ఆదేశించారు.

జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూలి గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా , గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.

రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేద వారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు.





ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు

అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు.

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కొల్పోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపీ గౌతం, అదనపు కలెక్టర్ లు, మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానాలపై ప్రజలలో చైతన్యం రావాలి..

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైద్యులు బి. వీరన్న**



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 3. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవయవదానం, భావి వైద్యుల పరీక్షల కోసం పార్థివ దేహాలను మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావడానికి సిద్ధంగా ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న పిలుపునిచ్చారు. బుధవారం రక్తదాన పక్షోత్సవాలలో భాగంగా రక్త, నేత్ర, అవయవ, పార్థివ దేహాల దానంపై పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో వీరన్న అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్రస్తుత సమాజంలో విపత్కర పరిస్థితుల్లో అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం లక్షలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.డయాబెటిస్ బారిన పడి డయాలసిస్ చేయించుకుంటున్న వారితోపాటు ప్రమాదానికి గురైన వారికి రక్తం ఎంతగానో అవసరం ఉందని తెలిపారు.ఆరోగ్యంగా ఉన్న వారు మూడు నెలలకోసారి రక్త దానం చేయవచ్చని సూచించారు. అలాగే కంటి చూపు సమస్యలు ఎక్కువగా ఎదుర్కొనే వారికి మరణానంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికీ కంటి చూపు వస్తుందని తెలిపారు. వివిధ రకాల జబ్బులతో అవయవాలు సక్రమంగా పని చేయని వారికి అవయవాలు దానం చేయడం ద్వారా వారికి పునర్జన్మ లభిస్తుందన్నారు. మరణానంతరం కూడా సమాజానికి ఫార్థివదేహం మెడికల్ కళాశాలకు అందించడం వల్ల బావి వైద్యులైన మెడికల్ విద్యార్థులకు శవంద్వారా వైద్య విద్య బోధన జరుగుతుంది వెల్లడించారు. మరణించిన తర్వాత కూడా సమాజానికి వారి మృతదేహాలు ద్వారా సేవ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ కుమారుడు ఎడ్ల వెంకట సాయి వరుణ్ పుట్టినరోజు పురస్కరించుకుని శ్రీనివాస్ యాదవ్ తన మరణానంతరం తన పార్థివదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి అందించడానికి ముందుకు రాగా ఆయన సతీమణి శ్రీలత అవయవదానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ దంపతుల నుంచి ఆయా దానాల అంగీకార పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్లు ఎడ్ల రమేష్, ఎడ్ల వేణుమాధవ్, చిట్యాల జనార్దన్, కాలనీ వాసులు గార్లపాటి మహిపాల్ రెడ్డి, మొగిలి వీరారెడ్డి, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జింగ్‌లో కిమ్‌తో పుతిన్ ప్రత్యేక భేటీ

**ఉక్రెయిన్‌తో యుద్ధంలో సాయపడినందుకు కృతజ్ఞతలు**

బీజింగ్,సెప్టెంబర్3(( అక్షరం న్యూస్

ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తరకొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటు-చేసింది. దీనికి పుతిన్ , కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ-జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ (÷ఖసశ।) దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

## కుమార్తెతో దర్శనమిచ్చిన కిమ్

**ఆమె తదుపరి కొరియా నేత అంటూ ప్రచారం**

బీజింగ్,సెప్టెంబర్3 అక్షరం న్యూస్

చైనా మిలిటరీ డే పరేడ్‌కు హాజరైన ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్-జు-యే తో కనిపించారు. ఆయన వెంట తన 13 ఏళ్ల కుమార్తె కిమ్-జు-యే విదేశీ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. దీంతో కిమ్ తర్వాత పాలనా పగ్గాలు ఆమె అందుకోనున్నారనే వార్తలకు ఇది సంకేతమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెండో ప్రపంచయుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఏర్పాటు-చేసిన ఆయుధ ప్రదర్శన, సైనిక కవాతులో కిమ్‌తో పాటు- ఆయన కుమార్తె పాల్గొంది. కిమ్ బుల్లెట్ ప్రూఫ్ రైలులో మంగళవారం బీజింగ్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. రైలు నుంచి దిగివస్తున్న సమయంలో ఆమె కిమ్ వెనక ఉన్నట్లు-అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మొదటిసారిగా 2022లో కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకువచ్చారు. అనంతరం 2023లో మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని నగరం ప్యాంగ్యాంగ్‌లో ఐసీబీఎంలు, ఇతర ఆయుధాలను ప్రదర్శించిన సమయంలో కిమ్-జు-యే కనిపించింది. నాటినుంచి పలు అధికారిక కార్యక్రమాలకు కూడా హాజరవుతోంది. ఇలా పదేపదే కుమార్తెతో ప్రత్యక్షమవడం వెనక.. భవిష్యత్తులో పగ్గాలు తన వారసులకే

దక్కుతాయన్న సంకేతాలను కిమ్ పంపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్-జు-యే మొదటిసారి కనిపించినప్పుడు ఆమె కిమ్ 'ప్రియమైన కుమార్తె'గా అక్కడి మీడియా అభివర్ణించింది. అనంతరం గౌరవనీయమైన కుమార్తె అంటూ ప్రస్తావించింది. ఈ విశేషణాన్ని అత్యంత గౌరవనీయులకు మాత్రమే ఉపయోగిస్తారు. కిమ్ కూడా భవిష్యత్తు నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న తర్వాతే ఆయన్ను గౌరవనీయ కామ్రేడ్‌గా పిలిచారు. ఇవన్నీ ఆమె వారసురాలన్న వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఆమె వయస్సు 13 ఏళ్లే కావడంతో.. వారసత్వ పగ్గాలు అప్పగించడానికి చాలా సమయం ఉందని ఉత్తర కొరియా వ్యవహారాలను గమనించే కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా దక్షిణకొరియా నిఘా వర్గాల ప్రకారం కిమ్‌కు ముగ్గురు పిల్లలు. తొలి సంతానం కుమారుడు. కిమ్ అనంతరం ఆయనకు రెండో సంతానంగా పుట్టిన కుమార్తె కిమ్-జు-యే అధికారాన్ని చేపట్టే అవకాశం ఉందని స్థానిక అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. కిమ్ కూడా వంశపారంపర్యంగానే అధికారానికి వచ్చారు. తండ్రి కిమ్ జోంగ్-2 2011లో మరణానంతరం పగ్గాలు చేపట్టారు.

# గణనాధుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి

- పండుగ వాతావరణంలో నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి.
- జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయకనిమజ్జనాలు.
- నిమిజ్జన కార్యక్రమం భక్తిప్రపత్తులతో నిర్వహించాలి.
- నిరంతర పోలీస్ నిఘా ఉంటుంది.., నిబంధనలు అతిక్రమించరాదు.
- పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదాం... జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 3.

వినాయకచవితి నుంచి నేటిదాకా జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా, ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయని, ఈనెల 5వతేదీన నిర్వహించనున్న నిమజ్జనం కార్యక్రమాన్ని కూడా ఘనంగా, మరింత ప్రశాంతంగా భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించుకుందామని, గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలుకుదామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గారు జిల్లా ప్రజలకు, వినాయకమండప నిర్వాహకులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనోత్సవం జరిగే నిజాం చెరువును జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ సందర్శించారు. అక్కడ పరిస్థితులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై పలుసూచనలు చేసారు.అనంతరం నర్సంపేట బైపాస్ సెంటర్లో ఉన్న గణేష్ మండపాన్ని సందర్శించి మండపంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, పాయింట్ బుక్ భద్రత చర్యలను ఎస్పీ పరిశీలించారు, మండప నిర్వాహకులు ఎస్పి ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 5 వ తేదీన శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, ఇందుకుగాను పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. చవితి ఉత్సవాలను ఎంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారో, మండప నిర్వాహకులు నిమజ్జనం కూడా అంతే ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవ శోభాయాత్ర ల పైన నిరంతర పోలీస్ నిఘా ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించరాదని తెలిపారు.నిమజ్జనం జరిగే ప్రాంతానికి పోలీస్ లు సూచించిన మార్గంలో క్రమపద్ధతిలో వినాయక స్వాములను తీసుకురావాలని, నిమజ్జనం చూసేందుకు వచ్చే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, భారీ కేడింగ్, తాగునీరు తదితర ఏర్పాట్ల చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.నిమజ్జన ప్రాంతాలలో అవసరానికి తగినట్లుగా క్రైన్ లు, గజఈతగాళ్ళు, సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

నిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నమని, ప్రజలు, మండపాల నిర్వాహకులు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.అందరం కలిసి ఆనందోత్సాహాలతో గంగమ్మ ఒడికి గణపయ్యను పంపించే వేడుకను ఘనంగా నిర్వహిద్దామని, జిల్లా ప్రజలందరినీ చల్లంగా చూడమని నిండుమనసుతో ప్రార్ధించి ప్రశాంతంగా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా నిమజ్జనోత్సవాలను నిర్వహించుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

**హైదరాబాద్,** ,సెప్టెంబర్3 అక్షరం న్యూస్

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించవమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609